TIMES OF VARTHA (28-08-24)D_times of varha main (13-2).qxd 8/28/2024 6:38 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | బుధవారం, 28- ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 32 | పేజీలు 09 | వెల : 6/-


## ఫోన్ మారిస్తే నేరం చేసినట్లా? : ఇడి, సిబిఐలపై సుప్రీం సీరియస్



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితురాలిగా ఉన్న బిఆర్ఎస్ ఎంఎల్సి కవితకు సుప్రీంకోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థల పనితీరుపై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులపై విచారణ చేస్తోన్న సిబిఐ, ఇడి తీరును ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం, ఎవరినైనా ఎంపిక చేసుకొని నిందితులుగా పేర్కొంటారా? అని నిలదీసింది. కేంద్ర దర్యాప్తు సంస్థల నిష్పక్షపాత వైఖరిపై అనుమానాలు వ్యక్తం చేసింది. కవిత బెయిల్ పిటిషన్‌పై నేడు విచారణ చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం సిబిఐ, ఇడి తీరును ఎండగట్టింది. కేవలం అప్రూవర్లుగా మారిన మాజీ నిందితుల వాంగ్మూలాలపైనే ఆధారపడలేరని, దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి సాక్షిగా మారారా? అని ప్రశ్నించిన ధర్మాసనం, ఎంపిక చేసుకున్నంత మాత్రాన వారిని నిందితులుగా చూస్తారా అంటూ మండిపడింది. ఇందులో న్యాయమెక్కడా? అని నిలదీసింది. ఈ క్రమంలోనే మద్యం కుంభకోణంలో కవిత పాత్ర ఉందని చెప్పేందుకు మీ వద్ద ఉన్న ఆధారాలేంటని కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రశ్నించింది. ధర్మాసనం ప్రశ్నలకు దర్యాప్తు సంస్థల తరఫున అడిషినల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు బదులిచ్చారు. సాక్షులుగా మారిన బుచ్చిబాబు, మాగుంట రాఘవ రెడ్డిలు ఇచ్చిన ఆధారాలను ప్రస్తావించారు. కవిత తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి జోక్యం చేసుకుంటూ 'ఈ వ్యక్తులు ఇచ్చిన వాంగ్మూలాల్లోనే అనేక అంశాలను ఇతర (కేజ్రీవాల్) కేసుల్లో ఆధారాలుగా

## సెప్టెంబర్ మొదటి వారంలో డీఎస్సీ ఫలితాలు

- ఆ తర్వాత మెరిట్ జాబితా విడుదల
- తుది కీపై విద్యాశాఖ కసరత్తు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి జిల్లా నియామక కమిటీ (డీఎస్సీ) రాతపరీక్షలకు సంబంధించిన తుది కీ విడుదలపై విద్యాశాఖ అధికారుల కసరత్తు వేగవంతమైంది. డీఎస్సీ ప్రశ్నాపత్రాలకు సంబంధించి ప్రాథమిక కీపై 28 వేలకుపైగా అభ్యంతరాలు వచ్చిన విషయం తెలిసిందే. వాటిని సబ్జెక్టు నిపుణులు పరిశీలిస్తున్నారు. ఈనెలాఖరులోగా ప్రశ్నాపత్రాల్లో ఉండే తప్పులపై నిర్ధారణకు వచ్చే అవకాశమున్నది. ఆ వెంటనే తుది కీని విడుదల చేస్తారు. అప్పుడే ప్రశ్నాపత్రాల్లో ఉండే తప్పులు, మార్కులు కలుపుతారా? లేదంటే ఆ ప్రశ్నలను తొలగిస్తారా? అన్నది విద్యాశాఖ అధికారులు ప్రకటిస్తారు. దీంతో డీఎస్సీ ఫలితాల

మిగతా 9లో..

## 17 నుంచి ప్రజా పాలన

- మరో 10 రోజులు దరఖాస్తుల స్వీకరణ
- రేషన్ కార్డులు, హెల్త్ కార్డులే ఎజెండా
- గోషామహల్‌లో కొత్త ఉస్మానియా దవాఖాన
- ఏడాదిలోగా 15 నర్సింగ్ కాలేజీలకు భవనాలు
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాష్ట్రవ్యాప్తంగా వచ్చే నెల 17వ తేదీ నుంచి పది రోజుల పాటు ప్రజా పాలన కార్యక్రమం చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అర్హులైన ప్రతి ఒకరికీ రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేస్తామన్నారు. మంగళవారం ఆయన సచివాలయంలో మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి వివిధ శాఖలతోపాటు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా ఎంచుకున్న స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ) ప్రణాళికలో ఉన్న వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఇకపై రేషన్ కార్డులు, హెల్త్ కార్డులకు సంబంధం ఉండదని, వేర్వేరుగా కార్డులు జారీ చేస్తామని చెప్పారు. ప్రజా పాలనలో భాగంగా ప్రతి కుటుంబం నుంచి వివరాలను సేకరిస్తామని తెలిపారు. ఆరోగ్య శ్రీ వైద్య సేవలకు, సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందించేందుకు ఇకపై హెల్త్ కార్డు ప్రామాణికంగా ఉంటుందన్నారు. హెల్త్ ప్రొఫైల్‌కు వివరాల సేకరణ, డిజిటల్ కార్డుల జారీకి కార్యాచరణ రూపొందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డెంగ్యూ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ దవాఖానల్లో పెరుగుతున్న కేసులపై ఆందోళన వ్యక్తం చేశారు. తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో ఫాగింగ్, స్ప్రే ముమ్మరం చేయాలని కోరారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు చేయాలన్నారు. పని చేయని ఉద్యోగులను, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టే చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే వారిని సస్పెండ్ చేస్తామని సీఎం హెచ్చరించారు. డెంగ్యూ, చికెన్ గున్యా కేసులు నమోదైన ప్రాంతాలకు కలెక్టర్లు వెళ్లి కారణాలను గుర్తించాలని, అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

### స్పీడ్.. పెంచండి

స్పీడ్ జాబితాలో ఉన్న 19 పనుల్లో ఉస్మానియా దవాఖాన కొత్త భవన నిర్మాణం, 15 కొత్త నర్సింగ్ కాలేజీలు, 28 కొత్త పారామెడికల్ కాలేజీలు, జిల్లాల్లో సమాఖ్య భవనాల నిర్మాణాలకు సంబంధించిన ప్రణాళికలపై ముఖ్యమంత్రి చర్చించారు. హైదరాబాద్‌లోని గోషామహల్‌లో ఉస్మానియా హాస్పిటల్ కొత్త భవనాన్ని నిర్మించాలని సీఎం ఆదేశించారు. గోషా మహల్‌లోని పోలీస్ విభాగం అధ్వర్యంలో ఉన్న స్థలాన్ని వెంటనే వైద్యారోగ్య శాఖకు బదిలీ చేయాలని అధికారులను ఆదేశించారు. పేట్లబుర్జులో ఉన్న పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్, సిటీ పోలీస్ అకాడమీ చుట్టూ ఉన్న స్థలాన్ని పరిశీలించాలని, గోషా మహల్‌లోని పోలీస్ స్టేడియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను అకడికి తరలించాలని సూచించారు. అనుభవజ్ఞులైన ఆరిటెక్ట్‌లతో దవాఖానకు డిజైన్లను తయారు చేయించాలని కోరారు. రాబోయే 50 ఏండ్ల అవసరాలను అంచనా వేసుకొని, కొత్త దవాఖాన నిర్మాణ డిజైన్లు ఉండాలని ఆదేశించారు. కనెక్టివిటీ రోడ్లను అభివృద్ధి చేయాలని, దవాఖాన చుట్టూ నలు వైపులా రోడ్డు ఉండేలా డిజైన్ చేయాలని చెప్పారు. అన్ని విభాగాలతోపాటు అకడమిక్ బ్లాక్, నర్సింగ్ ఉద్యోగులకు హాస్టళ్లు కూడా నిర్మించాలన్నారు. ఇప్పుడున్న ఉస్మానియా హాస్పిటల్ భవనాలను చారిత్రక కట్టడాలుగా పరిరక్షిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కొత్తగా నిర్మించే దవాఖానల పనులను వేగవంతం చేయాలని, 15 నర్సింగ్ కాలేజీ భవనాలను వచ్చే ఏడాదిలోగా పూర్తి చేయాలని

## మాకూ టైం వస్తది

- నేను కేసీఆర్ బిడ్డను..
- తప్పు చేసే ప్రసక్తే లేదు: ఎమ్మెల్సీ కవిత

### వడ్డీతో సహా చెల్లిస్తాం ! ఎమ్మెల్సీ కవిత




**న్యూఢిల్లీ :** ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు బెయిలు మంజూరు చేయడంతో ఆమె తిహాడ్ జైలు నుంచి విడుదలయ్యారు. అనంతరం భావోద్వేగానికి గురైన కవిత.. 'మాకూ టైం వస్తది. మమ్మల్ని ఇబ్బందులు పెట్టిన వారికి వడ్డీతో సహా చెల్లిస్తాం' అని హెచ్చరించారు. కవిత బెయిల్ వచ్చిన నేపథ్యంలో కవిత భర్త అనిల్, కుమారుడు ఆర్య, సోదరుడు కేటీఆర్ తోపాటు హరీశ్ రావు తదితరులు జైలు వద్దకు చేరుకున్నారు. వైద్య పరీక్షలతోపాటు జైలు నిబంధనలన్నీ పూర్తయిన తర్వాత రాత్రి 9.10 గంటలకు జైలు నుంచి కవిత బయటికొచ్చారు. సోదరుడు కేటీఆర్‌ను ఆమె ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. కేటీఆర్ తన చెల్లి నుదుటిపై ముద్దు పెట్టారు. అనంతరం ఆమె తన భర్త అనిల్, కుమారుడు ఆర్యను కౌగిలించుకున్నారు. ఆ తర్వాత పార్టీ నేతలందరికీ అభివాదం చేశారు. జై తెలంగాణ, జైజై తెలంగాణ.. అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తన కుటుంబ సభ్యుల గురించి ప్రస్తావిస్తున్న క్రమంలో ఆమె కన్నీరు పెట్టుకున్నారు. "అందరికీ నమస్కారం. ఐదున్నర నెలల తర్వాత అందరినీ కలవడం సంతోషం. 18 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నా. ఎన్నో ఎత్తు పల్లాలు చూశా. కానీ, వ్యక్తిగతంగా నా కుటుంబాన్ని, పిల్లలను వదిలి ఐదున్నర నెలలు ఉండడం ఇదే తొలిసారి. ఇలాంటి ఇబ్బందులు పెట్టిన వారందరికీ తప్పకుండా వడ్డీతో కలిపి చెల్లిస్తాం. మాకూ టైం వస్తది. కష్టకాలంలో మా కుటుంబానికి అండగా ఉన్న అందరికీ పాదాభివందనాలు. నేను తెలంగాణ బిడ్డను. కేసీఆర్ బిడ్డను. తప్పుచేసే ప్రసక్తే లేదు. నేను మొండిదాన్ని. చట్టబద్ధంగా నా పోరాటం కొనసాగిస్తా." అని కవిత చెప్పారు. కవిత జైలు నుంచి నేరుగా వసంత్ విహార్‌లోని బీఆర్ఎస్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ మహిళా కార్యకర్తలు ఆమెకు దిష్టి తీసి స్వాగతం పలికారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. కవిత కుటుంబ సభ్యులతో కలిసి రాత్రికి బీఆర్ఎస్ కార్యాలయంలోనే బస చేయనున్నట్లు ముఖ్య నేత ఒకరు తెలిపారు. బుధవారం రౌస్ అవెన్యూ కోర్టులో కవితతోపాటు మరో నలుగురిపై సీబీఐ దాఖలు చేసిన అనుబంధ చార్జిషీట్‌పై విచారణ జరగనుంది. దానికి ఆమె వర్చువల్‌గా హాజరవుతారు. మధ్యాహ్నం కవిత, కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు హైదరాబాద్‌కు బయల్దేరతారు.

### అనిల్, వద్దిరాజు పూచీకత్తు..

కవితకు సుప్రీంకోర్టు సీబీఐ కేసులో రూ.10 లక్షలు, ఈడీ కేసులో రూ.10 లక్షల చొప్పున పూచీకత్తుతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ మొత్తాలను కవిత భర్త అనిల్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చెల్లించారు. రౌస్ అవెన్యూ కోర్టులో పూచీకత్తు సొమ్మును జమ చేశారు. అనంతరం కోర్టు 4.20 గంటలకు కవిత రిలీజ్ వారెంట్ జారీచేసింది. ఆ కాపీని అనిల్, వద్దిరాజులు తిహాడ్ జైలు సిబ్బందికి అందజేశారు.

మిగతా 9లో..

## ఐసిసి చైర్మన్‌గా జై షా



**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) కొత్త చైర్మన్‌గా భారత్‌కు చెందిన జై షా ఎన్నికయ్యారు. జై షా ప్రస్తుతం భారత క్రికెట్ బోర్డు కార్యదర్శిగా కొనసాగుతున్నారు. కాగా, జై షా ఐసిసి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డిసెంబర్ 1న ఆయన ఐసిసి చైర్మన్‌గా బాధ్యతలు చేపడుతారు. రెండేళ్ల పాటు జై షా ఈ పదవిలో కొనసాగుతారు. ఇదే సమయంలో ఐసిసి చైర్మన్‌గా ఎన్నికైన అతిపిన్న వయస్కుడిగా జై షా గుర్తింపు దక్కించుకున్నారు. జై షా 35 ఏళ్ల వయసులో ఐసిసి చైర్మన్ పదవిని సొంతం చేసుకున్నారు. ఇదిలావుంటే భారత్ తరఫున ఈ పదవిని దక్కించుకున్న ఐదో వ్యక్తి జై షా. మరోవైపు ప్రస్తుతం ఐసిసి చైర్మన్‌గా గ్రెగ్ బార్క్‌లే కొనసాగుతున్నారు. ఆయనకు మరో దఫా చైర్మన్‌గా కొనసాగడానికి అర్హత ఉన్నా..ఈ పదవిని చేపట్టేందుకు విముఖత చూపారు. దీంతో ఆయన స్థానంలో తాజాగా బిసిసిఐకి చెందిన జై షాకు ఈ చైర్మన్ పదవి దక్కింది. కొన్నేళ్ల క్రితం జై షా భారత క్రికెట్‌లో ప్రవేశించారు. క్రికెట్ అభివృద్ధికి జై షా పలు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. దేశవాళీ క్రికెట్‌ను పటిష్టం చేసేందుకు జై షా పలు చర్యలు చేపట్టారు. కాగా, ఐసిసి చైర్మన్ పదవి దక్కించుకున్న జై షాకు అభినందనలు వెల్లువెత్తాయి. పలువురు ప్రముఖులు ఆయనను అభినందించారు.

## కాంగ్రెస్ న్యాయవాదులకు కంగ్రాట్స్

- కాంగ్రెస్, బీఆర్ఎస్ సమష్టి కృషితోనే కవితకు బెయిల్
- కేసీఆర్ రాజకీయ చతురతకు హాట్సాఫ్: బండి సంజయ్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల సమష్టి కృషి వల్లే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఢిల్లీ మద్యం కేసులో బెయిల్ వచ్చిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. కవితకు బెయిల్ ఇప్పించడంలో విజయం సాధించినందుకు కంగ్రాట్స్ అంటూ కాంగ్రెస్, ఆ పార్టీ న్యాయవాదులను ఎద్దేవా చేశారు. మీ అవిశ్రాంత కృషి చివరికి ఫలించిందని విమర్శిస్తూ ఎక్స్‌లో మంగళవారం ఆయన ఓ పోస్ట్ పెట్టారు. బీఆర్ఎస్ నేత బెయిల్‌పై బయటకు వచ్చారని, కాంగ్రెస్ నేత రాజ్యసభలోకి వెళుతున్నారని, కేసీఆర్ అద్భుతమైన రాజకీయ చతురతకు హాట్సాఫ్ అని పేర్కొన్నారు. బెయిల్ కోసం వాదించిన వ్యక్తికి బీఆర్ఎస్ పార్టీ మద్దతివ్వగా, కాంగ్రెస్ పార్టీ ఆ వ్యక్తిని రాజ్యసభకు నామినేట్ చేసిందని అన్నారు. ఈ క్విడ్ ప్రో కో వ్యవహారంలో భాగస్వాములు అభినందనలు తెలిపారు. విలీనం మాటా, ముచ్చట పూర్తయ్యాయని, ఇక అప్పగింతలే మిగిలాయని ఎద్దేవా చేశారు. కాగా, బండి సంజయ్ చేసిన ఈ పోస్ట్‌ను బీఆర్ఎస్ నేత కేటీఆర్, మాజీ ఎంపీ బొయినపల్లి వినోద్‌కుమార్ తీవ్రంగా తప్పుబట్టారు. అయితే, బీజేపీ నేతలు వారికి కౌంటరిచ్చారు. మాజీ మంత్రి కేటీఆర్ చదువుకున్న మూరు డంటూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంజయ్ చేసిన పోస్ట్‌లో తప్పేముంది, కవితకు బెయిల్ ఇవ్వాలని వాదించిన వ్యక్తికి కాంగ్రెస్ రాజ్యసభ టిక్కెట్ ఇవ్వడం నిజం కాదా ? అని ప్రశ్నించారు. అలాగే, కేటీఆర్ చదువుకున్న అజ్ఞాని అని, వినోద్ కుమార్ స్వయం ప్రకటిత మేధావి అని బీజేపీ నేత, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ దుయ్యబట్టారు.



TIMES OF VARTHA (28-08-24)D_times of varha main (13-2).qxd 8/28/2024 6:38 AM Page 2





## నేరాల నియంత్రణకే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిది

నేరాలను నియంత్రించేందుకే పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఏ ఐపిఎస్, ఐజి, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ల ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని బూడిద గడ్డ బస్తీ 20, 21, 22 వార్డులలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ మాట్లాడుతూ, బెల్లంపల్లిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులపై నిఘా ఉంచేందుకు, పట్టణంలో దొంగతనాలు, దోపిడీలకు తావు లేకుండా ఉండేందుకు పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది తెలిపారు. ప్రతి ఒక్కరూ వాహనాలకు సంబంధించిన సరైన ధృవ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. నేరాల నియంత్రణకు సౌకర్యార్థం సీసీ కెమెరాలు ఏర్పాటుకు చేసుకోవాలని, దీనికి పోలీసుల సహకారం ఉంటుందని తెలిపారు. బెల్లంపల్లిలో గంజాయి నిర్మూలన పోలీసులకు సమస్యగా మారిన పెద్ద సమస్య అని తెలిపారు. ఈసందర్భంగా గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా నార్కోటిక్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన డాగ్స్ స్క్వాడ్ తో అనుమానితుల వ్యక్తుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించమన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన తనిఖీలలో 45 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకొని, పోలీస్ స్టేషన్ తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్ పరిధిలోని సిఐ లు దేవయ్య, సయ్యద్ అఫ్జలూద్దీన్, ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొన్నారంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

మండలంలోని పొన్నారం గ్రామంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామ ముఖ్య కూడలిలో ఉట్టి కొట్టే కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉట్టి కార్యక్రమంలో యువకులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఉట్టి కొట్టే పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ పోటీలో మొదటి బహుమతి పెంచాల హర్షిత్ , రెండో బహుమతి సింగం శివ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ పెంచాల మధు, గ్రామస్థులు పెంచల రాజు, గడ్డం శ్రీనివాస్, బర్ల కృష్ణ, పెంచాల రాజలింగం, సతీష్, సురిమిళ్ళ శ్రీనివాస్,దొండ సంపత్,దుర్గం మధు,ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా అధ్యక్షుడు ఈద లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా రక్షణతో పాటు పర్యావరణ రక్షణే ధ్యేయం



### మంచిర్యాల అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి సంతోష్

### ఫారెస్ట్ బీట్ అధికారి రాజేశ్వరి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

ప్రజా రక్షణతో పాటు పర్యావరణ రక్షణ ధ్యేయంగా మంచిర్యాల ఫారెస్ట్ రేంజ్, సింగరేణి స్నేక్ సొసైటీలు పనిచేస్తున్నాయని మంచిర్యాల అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి సంతోష్, ఫారెస్ట్ బీట్ అధికారి రాజేశ్వరి లు తెలిపారు. మంగళవారం పట్టణంలోని కేకే ఓసిపి సమీపంలో 8 అడుగుల భారీ కొండచిలువ పామును గమనించిన ప్రజలు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా, వారు సింగరేణి స్నేక్స్ సొసైటీ సహాయంతో పామును సురక్షితంగా పట్టుకొని, అనంతరం దానిని అటవీ ప్రాంతంలో వదిలివేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి సంతోష్, బీట్ అధికారి రాజేశ్వరి లు మాట్లాడుతూ, వర్షాకాలం ప్రభావంగా పాములు ఇళ్లలోకి రావడం జరుగుతుందని, పామును చూసిన ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా, అటవీ శాఖ విభాగానికి గాని సింగరేణి స్నేక్ సొసైటీ టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి, సమాచారం తెలియజేయాలని సూచించారు. స్నేక్ సోసైటి సభ్యులు పామును సురక్షితంగా పట్టుకొని, అటవీ శాఖ ఆధ్వర్యంలో వాటిని తిరిగి వదిలి వేయడం జరుగుతుందన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడానికి ఎవరు పాములను చంపవద్దని కోరారు. సింగరేణి స్నేక్ సొసైటీ అధ్యక్షుడు అంగోత్ రవికుమార్ మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు సింగరేణి స్నేక్ సొసైటీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. పాములు కనిపించిన వెంటనే ప్రజలు వాటిని చంపకుండా స్నేక్ సొసైటీ హెల్ప్ లైన్ నెంబర్ 8897017110 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించిన 20 నిమిషాల్లోపు సొసైటీ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని, పాములను పట్టుకుని, సురక్షితంగా వాటిని తిరిగి అడవిలో వదిలేస్తారని తెలిపారు. మందమర్రి లో శ్రీనివాస్, మహేందర్, రామకృష్ణాపూర్ లో నరేష్, మంచిర్యాలలో రాజు, బెల్లంపల్లిలో దినేష్ లు సొసైటీ నుండి పనిచేస్తున్నారని తెలిపారు.

## నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్ లను మంగళవారం బోధన్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. సాలురా మండలం మంజీరా పరివాహక ప్రాంతం మంధర్నా నుండి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని స్టేషన్ కు తరలించి నట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు.

# మెదక్ జిల్లాచాలా ప్రశాంతమైన జిల్లా

### గణేష్ ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోండి

### జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ మీటింగ్ మెదక్ డి.ఎస్.పి శ్రీ.ప్రసన్న కుమార్ మరియు మెదక్ పట్టణ సీఐ శ్రీ.నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారు విచ్చేసినారు. ఈ సందర్భంగా జిల్లా జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారు మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలకు సంబంధించి పలు సూచనలు చేయడమైనది. మెదక్ జిల్లా చాలా ప్రశాంతమైన జిల్లా అని గణేష్ ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వదంతులు నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక మండపాల నిర్వాహకులకు మండపాల నిర్వహణకు పర్మిషన్లు కచ్చితంగా తీసుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖ కు సహాయంగా ఉండి గణేష్ పండుగను ఆనందంగా నిమర్జనం చేయాలని మండపాల నిర్వాహకులకు తెలిపారు. గణేష్ మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద అసంగిక కార్యకలాపాలు జరిపితే కఠిన చర్యలు 9 రోజులు మండపాల వద్దకు రాత్రి పోలీస్ పెట్రోలింగ్ ఈ సంవత్సరం వినాయక చవితి నవ రాత్రులు తేదీ:07-09-2024 నుండి విగ్రహాల స్థాపనతో ప్రారంభమై తేదీ:17-09-2024 న శోభాయాత్ర ఊరేగింపుతో ముగుస్తుంది. ఇట్టి శోభయాత్ర జరుపుకోను సమయంలో ప్రజాక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని కులాల మత పెద్దలతో షాద నగర్ పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసినా మాని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకునే అతి పెద్ద పండుగలలో గణేష్ పండుగ ఒకటని గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల సమస్య తలెత్తకూడదని, ఈ విషయంలో అధికారులు, సిబ్బంది కలిసి పనిచేయాలన్నారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో వేడుకలు జరిగేలా భద్రతా చర్యలు చేపడుతున్నామని గణేశ విగ్రహాల ప్రతిష్ఠాపన కు సంబంధించి ఇన్స్పెక్టర్లు ముందుగా నిర్వాహకులతో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించాలని తెలిపారు. నిమజ్జనానికి వచ్చే భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని విజిబుల్ పోలీసింగ్‌కు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని గణేష్ మండపంలో రోజంతా కనీసం ఇద్దరు వాలంటీర్లు ఉండేలా నిర్వాహకులు చూడాలని, మండపాల్లో షార్ట్ సర్క్యూట్ జరగకుండా నాణ్యమైన వైర్లను మాత్రమే వాడాలని ఎస్పి సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకుల వివరాలు, ఫోన్ నంబర్లు, కమిటీ వివరాలు, మండపాల ఇన్‌ఛార్జ్ ఫోన్ నంబర్లతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని విద్యుత్ ప్రమాదాలు, ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని గణేష్ మండపం నిర్వహణ కమిటీ వివరాలను సేకరించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు మల్లికార్జున్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ బీజేపీ మెదక్ పంజా విజయ్‌కుమార్ కౌన్సిలర్లు ప్రభు రెడ్డి లక్ష్మీనారాయణ గౌడ్ వంజరి రాజు బొద్దుల కృష్ణ అవారి శేఖర్ ఎకె. రెడ్డి కసపురం మధు రామగిరి శ్రీనివాస్ గంగాధర్ అరీఫ్ హుస్సియన్ (ఎడ్గా అధ్యక్షుడు) అరెల్ల అరవింద్ గౌడ్ (భజరాండల్) సయ్యద్ మున్నా (మాజీ కౌన్సిలర్) జాయ్ ముర్రే (సి ఎస్ ఐ ) శాంసన్ సందీప్ (సి ఎస్ ఐ ) అహ్మద్ (కాంగ్రెస్) గార్లు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో కాంట్రాక్టర్ వీరభద్రరావు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



పట్టణంలో వీరభద్ర రావు(కోనేరు) ట్రాన్స్ పోర్ట్ పేరుతో సుపరిచితుడైన కాంట్రాక్టర్ కోనేరు వీరభద్రరావు(80) అనారోగ్యంతో మృతి చెందాడు. విజయవాడలోని ఆయన నివాసంలో సోమవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు వీరభద్ర రావు కుటుంబ సభ్యులు తెలిపారు. వీరభద్ర రావు మరణ వార్త విని, పట్టణంలోని పలువురు ఆయన మృతికి సంతాపం తెలిపితూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరభద్ర రావు సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ గా పట్టణం తోపాటు సింగరేణి వ్యాప్తంగా మంచి పేరు గడించారు. అప్పట్లో కోల్ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ అంటే సింగరేణి వ్యాప్తంగా వీరభద్ర రావు ట్రాన్స్ పోర్ట్ కు మంచి పేరు కలదు. పట్టణంలోని ఎంతో మందికి తన ట్రాన్స్ పోర్ట్ లో ఉద్యోగాలు కల్పించడంతో పాటు తన లాగే కోల్ ట్రాన్స్ పోర్ట్ లో రాణించాలనే అనుకునే ఔత్సాహికులకు అవకాశాలు కల్పించడం తోపాటు, వారికి వెన్నుదన్నుగా నిలిచి, సహాయ సహకారాలు అందించారు. అదేవిధంగా ఎంతో మంది నిరుపేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మరణ వార్త తెలిసిన పలువురు ఆయనతో వారి కున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, కన్నీటి పర్యంతం అయ్యారు. కాగా మంగళవారమే విజయవాడ నగరంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఏజెన్సీ బంద్ పాక్షికం

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



గిరిజనుల సమస్యల పరిష్కారానికి, ఐటీడీఏ లోని బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కై ఆదివాసి ఐక్య సంఘాలు పిలుపుమేరకు ఇచ్చిన ఏజెన్సీ బంద్ పట్టణంలో మంగళవారం పాక్షికంగా కొనసాగింది. బంద్ లో పూర్తిస్థాయిలో విద్య సంస్థలు పాల్గొనగా, దుకాణ సముదాయాలు కొన్ని మాత్రమే బంద్ ను పాటించాయి. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు పట్టణంలో పర్యటిస్తూ, గిరిజన సమస్యల పరిష్కారానికి ఇచ్చిన బంద్ లో పాల్గొని, విజయవంతం చేయాల్సింది కోరారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘం నాయకులు మాట్లాడుతూ, బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయక్ పోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది భార్గవ్, నాయకులు మేషినేని అరుణ్ కుమార్, పాలమాకుల భీమ్ సేన్, పెద్ది అక్షయ్, పెద్ది వివేక్, రాజేష్, చందన్, మేషినేని నాగేష్, మంచాల లలిత, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి కుంట చెరువు శిఖం భూమిని కాపాడాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



కబ్జాకు గురైన సాయి కుంట శిఖం భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో మంచిర్యాల తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ స్వప్న కు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, మంచిర్యాల పట్టణం అభివృద్ధి చెందిన కొద్ది పట్టణంలోని చెరువులను కబ్జాలు గురవుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం ఒకపక్క చెరువులను కాపాడి, వ్యవసాయానికి వెన్నుదన్నుగా ఉండాలంటే, మరోపక్క రియల్ వ్యాపారులు స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల సహకారంతో పట్టణంలో ఉన్నటువంటి చెరువులను కబ్జాలు చేస్తూ, అక్రమ వెంచర్లు వేస్తున్నారని ఆరోపించారు. మంచిర్యాల మున్సిపాలిటీ పాలకవర్గం ప్రతిపాదించిన సాయి కుంట చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా చెరువు పూర్వపు హద్దులను వదిలి, కరకట్టలు పోయడం వల్ల, ప్రభుత్వ ఆశయం దెబ్బతినడం పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొందరికి వరంగా మారిందని తెలిపారు. సాయి కుంట చెరువు విషయంలో గతంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఆ ఫిర్యాదుతో అధికారులు ఎఫ్టిఎల్ ఏర్పాటు చేసి, శిఖం భూమిని వదిలేశారన్నారు. దీనితో రియల్ ఎస్టేట్ వ్యాపారులు శిఖం భూమిని కబ్జా చేసి, జోరుగా వెంచర్లు వేసి, అక్రమ వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు వెంటనే విచారణ చేసి, కబ్జాకు పాల్పడిన వారిపై క్రిములు కేసులు నమోదు చేసి, చెరువును కాపాడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సల్మాన్ పాషా, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు జుమ్మిడి గోపాల్, జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ, నేషనల్ స్టూడెంట్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పూరెల్ల నితీష్, టిపివిఎస్ జిల్లా అధ్యక్షుడు శివతేజ, డిబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో భౌతిక వసతుల కల్పనకు సహకరించండి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ప్రభుత్వ ఎంపిపిఎస్ పాఠశాలలో భౌతిక వసతుల కల్పనకు సహకారం అందించాల్సిందిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ లను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది కోరారు. ఈ మేరకు మంగళవారం ఐఎన్టియుసి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్యకు వినతి పత్రం అందించి, ఎమ్మెల్యే, ఏరియా జిఎం ల దృష్టికి సమస్యలు తీసుకువెళ్లి, సహకారం అందించాల్సిందిగా కోరారు. సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ, పాఠశాలలో 170 పైగా విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని, వారందరూ పేద, దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులకు చెందిన నిరుపేద విద్యార్థులని తెలిపారు. పాఠశాల పూర్తిగా ఆంగ్ల మాధ్యమంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు తగ్గినట్టుగా వసతులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో అదనంగా ఒక తరగతి గది, భోజనశాల, శుద్ధ జల ప్లాంటు, మరుగుదొడ్డి ఏర్పాటు చేసినట్లయితే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో వారి యొక్క భవిష్యత్తుకు, విద్యాభ్యాసానికి తోడ్పాటు అందించిన వారు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు కై ఇంటింటి సర్వే

టైమ్స్ ఆఫ్ వార్త-మోతె

కోదాడ మోతె ఓటర్ నమోదు కోసం. బి ఎల్ ఓ లు ఇంటింటి సర్వే చేపట్టాలని తహసీల్దార్ సంఘ మిత్ర అన్నారు మంగళ వారం మండల శ్రీ శక్తి భవన్ లో ఏర్పాటు చేసిన బి ఎల్ ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతు ప్రతి ఒక్కరు ప్రతి ఇంటికి వెళ్ళి తప్పులు లేకుండా ప్రతి ఓటు ఉన్న వారికి ఆధార్ ఫోన్ నెంబర్ ను అనుసంధానం చేయాలని కోరారు ఎవరైనా మృతి చెందిన వారిని తొలగించి కొత్త వారిని నమోదు చేయాలని తెలిపారు ఫోటో లు తప్పుగా పడిన వారిని మీ సేవ కేంద్రాలలో తిరిగి ఫోటోలు జత పరుచుకోవాలని తెలిపారు ఓటర్ లిస్ట్ లో డబులు పేర్లు ఉంటే వెంటనే తొలగించాలని కోరారు ఒక చోటు నుండి మరొక చోటుకు బదిలీ అయిన ఓట్లను జాగ్రత్త గా పరిశీలించి తప్పులు లేకుండా నమోదు చేయాలనీ సూచించారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పద్మజ ఏ యస్ ఓ శ్రీనివాస్ రెడ్డి అంగన్వాడీ టీచర్లు పద్మ పార్వతి గోవిందమ్మ సుజిత రజిత సునీత తదితరులు పాల్గొన్నారు







టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
28-08-2024



# గుర్తింపు పత్రంపై ఏఐటీయూసీ మౌనం వీడాలి





## సిఐటియు బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు

## ఎస్ వెంకట్ స్వామి, అల్లి రాజేందర్

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచిన ఏఐటియుసి యూనియన్ నాయకులు మౌనం వీడాలని, గెలిచిన సంఘానికి గుర్తుకు పత్రం ఇవ్వడం లేదని చెబుతుంది కానీ, ఎందుకు ఇవ్వడం లేదో కార్మికులకు చెప్పాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు డిమాండ్ చేశారు. ఎన్నికల్లో గెలిచిన కార్మిక సంఘాలకు గుర్తింపు పత్రం ఇచ్చి, స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించి, కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఏరియాలోని కేకే 5 గని మేనేజర్ ప్రదీప్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి, రాజేందర్ లు మాట్లాడుతూ, సింగరేణి ఎన్నికల్లో గెలిచిన ఏఐటియుసి నాయకులు గుర్తింపు పత్రం లేకుండా యాజమాన్యం నిర్వహిస్తున్న పలు సేఫ్టీ, ఇతర సమావేశాల్లో ఎందుకు పాల్గొంటుందో కార్మికులకు తెలపాలన్నారు. గుర్తింపు పత్రం లేకపోవడం వల్ల కార్మిక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, గుర్తింపు పత్రం ఇచ్చేంతవరకు, అన్ని కార్మిక సంఘాలతో సమావేశాలు నిర్వహించి, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి వచ్చిన లాభాల ను వెంటనే తెలియజేసి, అందులో నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 190/240 మాస్టర్లు నిండిన కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. సీఎంపీఎఫ్ ఆన్ లైన్ లో ఉన్న తప్పులను సరిచేసి, వెంటనే చిట్టీలు కార్మికులకు ఇవ్వాలని కోరారు. 2011లో ఒప్పందమైన అలవెన్స్ లపై ఐటి మాఫీ ఒప్పందాన్ని సింగరేణి కార్మికులకు అమలు చేయాలని, కార్మికుల సొంతింటి కలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా సింగరేణి ఎన్నికల్లో గెలిచిన సంఘాలకు రెండు సంవత్సరాల కాల పరిమితితో గుర్తింపు పత్రం ఇచ్చి, కార్మిక సమస్యలపై స్ట్రక్చర్ సమావేశాలకు ఆహ్వానించాలన్నారు. లేని పక్షంలో అన్ని యూనియన్లతో సమావేశాలు నిర్వహించి, కార్మిక సమస్యలు పరి ష్కరించాలన్నారు. తదితర కార్మిక సమస్యలపై యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులతో సంతకాల సేకరణ నిర్వహించి, యాజమాన్యానికి వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని, ఈ పోరాటంలో భాగంగా ఆగస్టు 30 న ఏరియా జిఎం కార్యాలయం వద్ద నిర్వహించు ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు రామగిరి రామస్వామి, గని అసిస్టెంట్ పిట్ కార్యదర్శి చీకటి వంశీ, నాయకులు కలువల శ్రీనివాస్, దుర్గం రాంబాబు, భేతి భరత్, అలువాల సంజీవ్ పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణతో విద్యార్థుల్లో క్రమశిక్షణ



టైమ్స్ ఆఫ్ వార్త- మందమర్రి

స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశం పట్ల భక్తిశ్రద్ధలు కలుగుతాయని ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. పట్టణంలోని సిఐఎస్ఎఫ్ బ్యారక్ లో ద భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్టిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ ఫర్ గైడ్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ఈ శిక్షణ కార్యక్రమం ఆగస్టు 27 నుండి మొదలుకొని సెప్టెంబర్ 1 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో రామగుండం, మందమర్రి, శ్రీరాంపూర్, గోలేటి లకు చెందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొననున్నారన్నారు. తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ తో స్కౌటింగ్ లో అధునాతన స్కిల్స్ నేర్చుకోవడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ టెస్టింగ్ లో ఉత్తీర్ణులైన వారికి గవర్నర్ అవార్డుకు ఎంపికయ్యే అవకాశం ఉందన్నారు. ఈ క్యాంపులో 4 ఏరియాల నుంచి సుమారు 30 మంది గైడ్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, సింగరేణి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె పురుషోత్తం, ఏరియా సెక్యూరిటీ అధికారి రవి, హైదరాబాద్ స్టేట్ ఆర్గనైజేషన్ కమిషనర్ ఫర్ గైడ్స్ ప్రమోదిని, కొత్తగూడెం లీడర్ ఆఫ్ ది కోర్స్ అండ్ భరతమాత, స్టేట్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు పి సాయి, నిరంజన్, సిబ్బంది అమర జ్యోతి, గోలేటి డిస్టిక్ ట్రైనింగ్ కమిషనర్ భాస్కర్, మందమర్రి డిటిసి గైడ్ కెప్టెన్ కల్పలత, శక్తి కుమార్ పొదార్, లోకల్ ఆర్గనైజేషన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన పడొద్దు



## రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## చెన్నూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

రుణమాఫీ విషయంలో రైతులేవరు ఆందోళన పడొద్దని చెన్నూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం మండలంలోని సండ్రోన్ పల్లి వద్ద గల రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు రుణమాఫీ విషయంలో కుటుంబ సభ్యుల నిర్ధారణ లేకపోవడం, రెండు లక్షలకు మించి రుణాలు కలిగి ఉండడం, పాస్ పుస్తకాలు లేకుండా బ్యాంకుల్లో రుణాలు ఉండడం, ఆధార్ వివరాలలో తప్పులు ఉండడం వంటి తదితర కారణాల వలన మండల పరిధిలో ఇప్పటివరకు దాదాపు 400 మంది రైతులకు రుణమాఫీ అమలు కాలేదని తెలిపారు. వారందరికి రైతువేదికలో ఏఓ, ఏఈఓ లు సమస్యను బట్టి దరఖాస్తులు తీసుకొని, ప్రభుతం ఇచ్చిన ప్రత్యేక యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. దీంతో నాలుగవ విడతలో సమస్యలు పరిష్కరించి, రైతుల ఖాతాల్లో రుణ మాఫీ జమ చేయడం జరుగుతుందన్నారు. అదేవిదంగా ప్రతి మంగళవారం రైతు వేదికలో నిర్వహించబడే రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ఏఓ కిరణ్మయి, ఏఈఓ లు ముత్యం తిరుపతి, కనకరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సింక్రో సర్వ్ గ్లోబల్ సొల్యూషన్ సంస్థ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి





## ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కులవృత్తులకు సంబంధించి నైపుణ్యం కలిగిన సిబ్బంది లేకుండా నిర్వహిస్తున్న సింక్రో సర్వ్ గ్లోబల్ సొల్యూషన్ సంస్థ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్ అన్నారు. శిక్షణ ఇచ్చిన అభ్యర్థుల నుంచి సర్టిఫికెట్ల కోసం లంచం డిమాండ్ చేయటం ఏంటని ఆయన ప్రశ్నించారు. సింక్రో సర్వ్ గ్లోబల్ సొల్యూషన్ సంస్థ వద్ద అభ్యర్థులతో కలిసి ఎన్ ఎస్ యు ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరద బట్టు వేణు రాజ్ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వేణు రాజ్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి కౌశల్ యోజన ద్వారా కులవృత్తులైన వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, స్వర్ణకారులు, శిల్పకారులు, చర్మకారులు తదితర వృత్తులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇచ్చే కార్యక్రమం ప్రభుత్వం సింక్రో సర్వ్ గ్లోబల్ సొల్యూషన్స్ అనే సంస్థకు అప్పగించిందన్నారు. అయితే అందులో శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు కోర్సు శిక్షణ పూర్తి అయిన 20 రోజుల్లోగా సర్టిఫికెట్స్ ఇవ్వాల్సి ఉండగా మూడు నెలలు అయినా ఇప్పటికీ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, అభ్యర్థులు సర్టిఫికెట్స్ అడిగితే సింక్రో సర్వ్ గ్లోబల్ సొల్యూషన్స్ యాజమాన్యంలోని కొంతమంది సిబ్బంది డబ్బులు అడుగుతున్నారని ఆయన అన్నారు. ఈ సింక్రో సర్వ్ గ్లోబల్ సొల్యూషన్స్ సంస్థకు శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం ఇచ్చిన అర్హతలేమి లేవని, సంస్థలో శిక్షణ ఇవ్వడానికి సరైన టూల్ కిట్లు గాని వివిధ వృత్తుల పరంగా నిష్ణాతులైన నైపుణ్యం కలిగిన బోధన, బోధనేతర సిబ్బంది లేరని కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులకు ఆశపడి సింక్రో సర్వ్ గ్లోబల్ సొల్యూషన్స్ అనే నకిలీ సంస్థను ఏర్పాటు చేసి శిక్షణ పేరుతో వందల మంది విద్యార్థుల సమయాన్ని, శ్రమను వృధా చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వృత్తి విద్య శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిన ఏ అర్హతలు, ప్రామాణికలు, మౌలిక వసతులు ఈ సింక్రో సర్వ్ గ్లోబల్ సొల్యూషన్స్ సంస్థకు లేనప్పటికీ ఈ సంస్థకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని ఆరోపించారు. ఈ సంస్థ కేంద్ర ప్రభుత్వ నిధులకు ఆశపడి తూతూ మంత్రంగా శిక్షణ కాలం పూర్తిచేసి ఇప్పుడు సర్టిఫికెట్స్ కావాలంటే విద్యార్థులను లంచం డిమాండ్ చేస్తుందని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సింక్రో సర్వ్ గ్లోబల్ సొల్యూషన్ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, ఈ సంస్థ ద్వారా శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు వెంటనే సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివ, కౌశిక్, శ్రీను, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు

# కనీస వేతనాలు అమలు చేయాలని

# 30న ఛలో ఎస్పిడి ఆఫీస్‌ను జయప్రదం చేయండి



## ఐఎఫ్టియు జిల్లా ప్రధానకార్యదర్శి ఏం. సుధాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్, వర్కర్లకు బేసిక్ పే అమలు కోసం, ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ.యు) ఆధ్వర్యంలో ఈనెల 30న జరిగే చలో ఎస్.పీ.డీ , (హైదరాబాద్) కార్యాలయం పిలుపును జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిచ్ పల్లి కేజీబీవీ మోడల్ స్కూల్ హాస్టల్ వద్ద పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్, వర్కర్లకు వెంటనే కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ముఖ్యంగా కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన కేజీబీవీల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలన్నారు. రిటర్మెంట్ వయసును 65 ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. ఉద్యోగ, ఆరోగ్య భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. వంట పాత్రలు ఇతర సామాగ్రిని సరిపడా కొత్తవి అందించాలన్నారు. డ్యూటీచార్ట్ అమలు చేసి, పనిభారం తగ్గించాలన్నారు. కంప్యూటర్ ఒకేషనల్ ఇన్స్ స్ట్రక్టర్లకు ఫుల్ టైం వేతనాలు ఇవ్వాలన్నారు. ఏఎన్ఎం లకు నైట్ డ్యూటీలు తగ్గించాలన్నారు. నాన్ టీచింగ్ సిబ్బందికి బదిలీలు చేపట్టాలన్నారు. గత, ప్రస్తుత ముఖ్యమంత్రులు ఇచ్చిన హామీ మేరకు నాన్ టీచింగ్, వర్కర్లను రెగ్యులరైజ్ చేసే ప్రక్రియను ప్రారంభించాలన్నారు. పై డిమాండ్ల సాధన కోసం ఈనెల 30న యూనియన్ ఆధ్వర్యంలో చలో ఎస్.పి.డి (హైదరాబాద్) ఆఫీస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్ వర్కర్లు ఈ పిలుపును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టీ.యు జిల్లా నాయకులు డి. కిషన్, బి. మురళి, మోహన్, కేజీబీవీ, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్ సిబ్బంది సుజాత, గీత, దుర్గ, సుజాత, లలిత, పార్వతి, జమున, అనురాధ, లక్ష్మీ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు





## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి తనిఖీ

## మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టంగా కృషి చేస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అవుట్ పేషంట్, ఇన్ పేషంట్ విభాగాలను, ఫీవర్ వార్డు, ఆపరేషన్ థియేటర్, శస్త్ర చికిత్స వార్డు, రక్త నిధి కేంద్రం, సెంట్రల్ ల్యాబ్, ఎలిసా టెస్ట్ సెంటర్, టీ.హబ్ సెంటర్ తదితర వాటిని సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. ప్రతిరోజూ సగటున ఎంతమంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారు, వారిలో ఎంతమంది ఇన్ పేషంట్లుగా అడ్మిట్ అవుతున్నారు, డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు వంటి వాటితో ఎంతమంది ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు తదితర వివరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ ను అడిగి తెలుసుకున్నారు. రోగుల అవసరాలకు సరిపడా మందులు, ప్లాస్మా, ప్లేట్ లెట్ యూనిట్స్ అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. ఆయా విభాగాల వారీగా అందిస్తున్న వైద్య సేవల పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఫీవర్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారికి అందుతున్న వైద్యాసదుపాయల గురించి వాకబు చేశారు. బ్లడ్ సాంపిల్స్ సేకరించి, వాటిని పరీక్షించిన అనంతరం రోగులకు అందిస్తున్న రిపోర్టులు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆన్ లైన్ పద్ధతిలో నిర్వహిస్తున్న ఓ.పీ రిజిస్ట్రేషన్ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అధికారులను అప్రమత్తం చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడమే కాకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నామని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలపై వారికి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా జ్వరాలతో ఆసుపత్రులకు వచ్చే ప్రతి ఒక్కరికి రక్త నమూనాల సేకరణ, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్, డయేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా, మెరుగైన వైద్య సేవలు అందించేలా పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. సీజనల్ వ్యాధుల తీవ్రతను దృష్టిలో పేరుకుని జీజీహెచ్ లో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జీజీహెచ్ తో పాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, సీహెచ్సీలు, పీహెచ్సీలలో ప్రత్యేకంగా ఫీవర్ వార్డులను నెలకొల్పి సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లోనూ సీజనల్ వ్యాధులకు సంబంధించిన రోగుల వివరాలను కూడా రోజువారీగా తెప్పించుకుని, వారికి అందిస్తున్న వైద్య సేవలను జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులచే నిశితంగా పర్యవేక్షణ జరిపిస్తున్నామని కలెక్టర్ వివరించారు. అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ లో వైద్య చికిత్సలకు నిర్ణీత రుసుము మాత్రమే వసూలు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అన్ని రకాల అధునాతన వైద్య పరికరాలు, ఎలిసా టెస్టింగ్, ప్లాస్మా, ప్లేట్లెట్స్ సెపరేషన్ వంటి యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు హితవు పలికారు. జీజీహెచ్ లో మౌలిక వసతుల మెరుగుదలకు సంబంధించిన ప్రతిపాదనలపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రసాద్ తదితరులు ఉన్నారు.





## ఇందూర్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు.



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని ఇందూర్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, రాధ, గోపికలు తదితర వేష ధారణల్లో అలరించారు. ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి విశిష్టత ను తదితర అంశాలను పాఠశాల కరెస్పాండంట్ కొడాలి కిషోర్ వివరించారు. ఈ కార్యక్రమం లో లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు, బసవేశ్వరరావు, లయన్స్ ప్రతినిధులు నరసిం హారెడ్డి, ఎస్ శ్రీనివాసరావు, శ్యాంసుందర్, నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో ఘన సత్కార కార్యక్రమం





టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమం నిర్వహించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యామ్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్ లను వారి నివాసంలో వీరశైవ లింగాయత్ సమాజ్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. వీరశైవ లింగాయత్ సమాజ్ కు చెందిన శ్యామ్ రావ్ ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా, చీల శంకర్ ను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమింపబడడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నిరంతరం రైతుల కోసం కృషి చేసే శంకర్ కు పదవి రావడం అభినందనీయమన్నారు. వీరశైవ లింగాయత్ సమాజ్ సభ్యులకు బాధ్యతలు ఇచ్చిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి లింగాయత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు దేశాయ్, పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ పటేల్, కర్నే శంకర్, సుకుమార్ అప్ప, నర్సింగప్ప, లింగయ్య, లచ్చప్ప, గంగారం, శ్రీనివాస్, ప్రకాష్ పటేల్, అశోక్ పటేల్ ఆయా గ్రామాల లింగాయత్ సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

## బోధన్ లో బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ రావడంతో బోధన్ బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈడి, సీబీఐ కేసులలో రెండింటికీ బెయిల్ రావడంతో బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు కాలుస్తూ సంబరాలు నిర్వహించారు. ఎన్ని అక్రమ కేసులు వేసిన కడిగిన ముత్యంలా బయటకు వస్తుంద ని గతంలోనే కేసిఆర్ చెప్పారని పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంజీవ్ కుమార్, సీనియర్ నాయకులు మహమ్మద్ రజాక్, నక్క లింగారెడ్డి, పెర్కా రామకృష్ణ , రవి శంకర్ గౌడ్, నరేష్ కుమార్, అల్లాడి దేవ, అహ్మద్, సాగర్, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపుల కేసులో యువకునికి రెండున్నర ఏండ్ల జైలు శిక్ష



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నవీపేట్ మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల రవి అనే యువకునికి వరకట్న వేధింపుల కేసులో మంగళవారం బోధన్ కోర్టు రెండున్నర ఏండ్ల జైలు శిక్షను ఖరారు చేస్తూ తీర్పును వెలువరించింది.వివరాలిలా ఉన్నాయి. ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల లావణ్య 2016లో తన భర్త ఎర్రోళ్ల రవి అదనపు వరకట్నం తీసుకురావాలంటూ వేధింపులకు గురిచేస్తున్నాడని ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.వాదోపవాదాలు విన్న కోర్టు మంగళవారం నిందితుడు రవికి రెండున్నర ఏండ్ల శిక్షను ఖరారు చేసింది.

## పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలి

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్



ఆర్మూర్ ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలల ఆకస్మిక తనిఖీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని నిజామాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ సంబంధిత ప్రభుత్వ జూనియర్ కాలేజీల ప్రిన్సిపల్, మిత్రులందరికీ ఆదేశించారు. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలను జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలలో అడ్మిషన్ల ప్రక్రియ, ఆన్లైన్ నమోదు, విద్యార్థుల ఫోటోలు, సంతకాలను ఆన్లైన్లో నిక్షిప్తం చేయడం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా రెండు కళాశాలలో అడ్మిషన్లు అకడమిక్ పై పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహించారు. కళాశాలలలో మొక్కలను నాటాలని, నాటిన మొక్కలను పరిరక్షించాలని ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల విద్యార్థులు అభ్యసిస్తున్నందున వారి అభ్యున్నతికి కృషి చేయాలని ప్రిన్సిపాల్, అధ్యాపకులను ఆదేశించారు. అదేవిధంగా కళాశాలలలో విద్యార్థులు క్రమశిక్షణ పాటిస్తూ ప్రతిరోజు కళాశాలకు హాజరయ్యే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. ప్రతి విద్యార్థి, విద్యార్థినిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విద్యా బోధన జరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు విజయేందర్ రెడ్డి, నుస్రత్ జహాన్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం కొరకు స్థల పరిశీలన



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని 401 సర్వేనెంబర్ లో గల 25 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం కొరకు మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిశెట్టి పున్నంచందర్ ఆర్ అండ్ బి ఏ ఈ శంకర్రావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గుగులోతు లక్ష్మణ్ , సర్వేయర్ కృష్ణ ,రికార్డ్ అసిస్టెంట్ మైసూర్ తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో పీవీ శ్యామ్ సుందర్‌రావు జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని. భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర నాయకులు శ్రీ పీవీ శ్యామ్ సుందర్ రావు గారి జన్మదినోత్సవం సందర్భంగా ఈరోజు మండల కేంద్రంలోని లలిత కలెక్షన్ దగ్గర కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాచకొండ కృష్ణ,మాజి ఉప సర్పంచ్ మైసోల్ల మచ్చ గిరి రేగూరి అమరేందర్ , బుంగమట్ల మహేష్,దయ్యాల వెంకటేష్ ,రావుల పద్మారెడ్డి,వెల్లంకి మురళి, ఎర్రబోలు జంగయ్య పాతకోట నరేష్,కొక్కల ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

### ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్దన్ రెడ్డి, బాల శంకర్ గౌడ్



టైమ్స్ అఫ్ వార్త-వలిగొండ

తేదీ 24 శనివారం రోజున లోతుకుంట స్వామి గౌడ్ కుమారుడు మని చరణ్ పదో తరగతి జెడ్పిహెచ్ఎస్ ఆరూరు విద్యార్థి అకస్మాత్తుగా మరణించడం జరిగినది వారి కుటుంబాన్ని పరామర్శిచి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది వారి కుటుంబానికి ఆర్థిక సాయం మాజీ %ఎ.జూ.జూ% జనార్దన్ రెడ్డి 5000 , బాలశంకర్ గౌడ్ 2000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి మండల్ ఓబీసీ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్ గౌడ్ మాజీ సర్పంచ్ పోలె పాక చేమ్మయ్య జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు మండల మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు బండి రవి కుమార్ పాండురంగారెడ్డి జాడ నవీన్ బత్తిని మచ్చగిరి లోతుకుంట శివ లోతుకుంట బాలయ్య మరియు తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి తెలిపినారు.

## ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చెయ్యాలి

టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ ఆగస్టు 27



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని భువనగిరి నియోజకవర్గ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు జోగు అంజయ్య ప్రభుత్వానికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు ఇప్పటికే అనేకమంది ఉద్యమకారులు చనిపోయారని మరి కొంతమంది ఆర్థికంగా నష్టపోయి రోడ్డున పడ్డారని అలాంటి వారిని గుర్తించి ఆదుకోవాలని అన్నారు తెలంగాణ సమరయోధులుగా. గుర్తింపు కార్డులు ఇచ్చి. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాలు ఇంటి స్థలం ఇచ్చి ఆదుకొని ప్రభుత్వం మరో చరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు ఈ సమావేశంలో వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలను పరిశీలించిన కలెక్టర్



మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

స్థానిక మెదక్ పట్టణంలోని పిల్లి కొట్యాల్లో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం అధికారులతో పరిశీలించారు. డిపార్ట్మెంటల్ తరగతి గదులు, ల్యాబులు , ప్రయోగశాలలు, వివిధ రకాల వసతి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలో అన్ని రకాల వసతులతో పాటు విద్యార్థులు నేర్చుకోవడానికి అనువైన అన్ని అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శివ దయాల్, ప్రిన్సిపల్ రవీందర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గా మాధవి

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మన్



మెదక్ జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్( డిఐఈఓ)గా మెదక్ లోని బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవి మంగళవారం అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ డిఐఈఓ గా పనిచేసిన సత్యనారాయణ ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ చేపడుతున్న నేపథ్యంలో జిల్లా లో సీనియర్ ప్రిన్సిపాల్ గా ఉన్న మాదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ విద్య బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో మెదక్ జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు తనవంతు ప్రయత్నిస్తానని ఆమె తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉండే కళాశాలలపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కళాశాలలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ (టిజీఎల్ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీపతి సురేష్ బాబు ఆధ్వర్యంలో సంఘం నేతలు కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిజీఎల్ఏ జిల్లా అధ్యక్షులు ఉస్మాన్, ప్రధాన కార్యదర్శి వేణు మాధవ్, కోశాధికారి సంజీవ్ జిల్లా నాయకులు అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
28-08-2024


# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



## నీటిని నిల్వ ఉంచకూడదు

## ఆస్పత్రిలో మందుల కొరత రానీయొద్దు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

స్థానిక నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి , వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆస్పత్రిలో రోగులతో మాట్లాడారు ఎక్కడ నుంచి వచ్చారు? ఎన్ని రోజులు నుంచి హాస్పిటల్ లో ఉంటున్నారు?ఏం జబ్బు వచ్చింది ?ఏం మందులు వాడుతున్నారు? ఇంక ఎన్ని రోజులు వైద్యులు ఉండమంటున్నారు అంటూ ప్రతి రోగి దగ్గరికి వెళ్లి పలకరించారు. వైద్య సేవలు ఎలా అందుతున్నావి, హాస్పిటల్లో ఏదైనా సమస్యగా ఉందా? అంటూ అన్ని వార్డులో ఉన్న రోగులను వివరాల అడిగి తెలుసుకున్నారు.మెడికల్ స్టోర్ రూమును పరిశీలించి సిబ్బందిని మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. జిల్లాలో కేవలం మూడు తీవ్ర జ్వర కేసులు మాత్రమే ఉన్నాయని, అవి కూడా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. అంటూ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గుంతలలో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి అని ఆయన అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల వ్యాప్తిని అరికట్టడానికి కిరోసిన్, క్రూడ్ ఆయిల్ ను చల్లడం ద్వారా దోమలను నివారించవచ్చని ఆయన చెప్పారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా తదితర వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇండ్లల్లో నీటి నిలువలు లేకుండా, పరిశుభ్రంగా ఉంచుకోవలాన్నారు. ఇంటి పరిసరాలలో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, వాడిన టీ కప్పులు, ఇతర నీటి నిలువలు గల చిన్న పాత్రలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. వారానికి ఒక సారి నీటి పాత్రలను శుభ్రపరచి నీటిని నింపుకోవాలనీ, ఇండ్ల లో వాడే కూలర్స్, ఫ్రీజ్, ఏ సీ లలో నీరు నిల్వ లేకుండా ఎపటికప్పుడు శుభ్రపరచుకొని జాగ్రత్త పడాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో లార్వాను గుర్తించి ఇలాంటి వాటివల్ల సీజనల్ వ్యాధులు వస్తాయని ఇలాంటి వాటిని నిర్మూలించాలని అధికారులకు సూచించారు.జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాడుబడిన బావులను, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను తొలగించాలని, మలేరియా, డెంగీ ,టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని తెలిపారు. ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. అల్పాహారం వేడి చేసిన భోజనం తీసుకోవాలన్నారు. నిలువ చేసిన పదార్థాలు బయట తినుబండాలకు దూరంగా ఉండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణ స్వామి ముదిరాజ్ 131వ జయంతి వేడుకలు



కార్యక్రమం లో పాల్గొన్న ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్ ముదిరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ముదిరాజ్ సంఘ వ్యవస్థాపకులు ,సంఘ సంస్కర్త, మాజీ మేయర్ శ్రీ కృష్ణ స్వామి ముదిరాజ్ 131వ జయంతి వేడుకలు శోభన బస్ స్టాప్ ,బాలానగర్ నందు గల విగ్రహం వద్ద ఘనంగా కూకట్ పల్లి ముదిరాజ్ బంధువులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్ ముదిరాజ్.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్.. సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ మంజూరి పై పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ లో పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ జిల్లా కార్యాలయ ఆవరణలో బాణసంచా కాల్చి నినాదాలు చేశారు. ఈ శుభ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు నాయకులు మిఠాయిలు పంచుకుని సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు డి. విఠల్రావు, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, ఎనుగందుల మురళి, చింతకాయల రాజు, తెలంగాణ శంకర్, ప్యాట సంతోష్, మాకు రవి, ఫహీం ఖురేషి, నరేష్, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## యువత స్వయం శక్తితో జీవితంలో అభివృద్ధి సాధించాలి.... బండి రమేష్




### స్వ శక్తి తో కంపెనీ స్థాపించి పలువురు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్న వీరాంజనేయులు కు అభినందనలు.. బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

యువత ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల కోసం సమయం వృధా చేయకుండా స్వయం శక్తితో జీవితంలో అభివృద్ధి సాధించాలని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, సూచించారు. కెపిహెచ్ బి స్థానికుడు రుద్రపాటి వీరాంజనేయులు అనే యువకుడు ఇటీవల ఇంటీరియర్ కన్స్ట్రక్షన్ కంపెనీ స్థాపించాడు. ఈ కంపెనీ ద్వారా పలువురు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్నారు. దీనికి సంబంధించిన బ్రోచర్ ను బాలనగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా యువకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, పుష్పారెడ్డి, మేనేజర్ సంపత్,వెంకట్,నారాయణ పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మూసాపేట్ జనతా నగర్ హనుమాన్ ఆలయం వద్ద వి.హెచ్.పి జిల్లా ప్రతినిధులు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు,కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఈ వేడుకల్లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా వి.ఎచ్.పి నాయకులు వారిని ఘనంగా స్వాగతించి సన్మానించారు.

## తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారు చేయాలి : ఎంపీఓ..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అసెంబ్లీ వారిగా ఉన్న ఓటర్ లిస్టును గ్రామపంచాయతీ వార్డుల వారిగా ఓటర్ జాబితాను తయారు చేయాలని, తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారు చేయాలని ఓటు హకు అందరి బాధ్యత అని ఎడపల్లి ఎంపీఓ మన్మోహన్ శాస్త్రి తెలిపారు.త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా అసెంబ్లీ వారిగా ఉన్న ఓటర్ లిస్టును గ్రామపంచాయతీ సెక్రటరీలు గ్రామ పంచాయతీ వార్డుల వారిగా ఓటర్ జాబితాను తయారు చేస్తున్నారు.ఈసందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ...వార్డుల వారిగా ఓటరు పారదర్శకంగా ఉండాలన్నారు. 18సంవత్సరాల యువతీ, యువకులకు ఖచ్చితంగా ఓటు హక్కు కలిగి ఉండే విధంగా జాబితా తయారు చేయాలన్నారు. ఇంటింటికి అవగాహన కల్పిస్తూ ఓటర్లతో కలిసి మెలిసి ఉంటూ అవగాహన కల్పిస్తే ప్రజలకు అపోహాలు తొలగిపో తాయన్నారు. ముఖ్యంగా ఓటరు లిస్టులో జాగ్రత్తగా జాబితా తయారు చేయాలన్నారు.ఎలాంటి తప్పులు జరిగిన వారే బాధ్యత వహించాలన్నారు.ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత మండల స్థాయి అధికారికి తెలపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓతో పాటు గ్రామ సెక్రెటరీలు,తదితరులు ఉన్నారు.

## ఎంఎల్సీ కవితకు బెయిల్ రావడం హర్షణీయం : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

### ఎన్నటికైనా న్యాయం గెలుస్తుందన్న నమ్మకాన్ని సుప్రీం కోర్ట్ మరో మారు రుజువు చేసింది... కృష్ణా రావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ ఆడబిడ్డ శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత కు సుప్రీం కోర్టు లో బెయిల్ లభించడం హర్షణీయమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ఎన్నటికైనా న్యాయం గెలుస్తుందన్న నమ్మకాన్ని సుప్రీం కోర్ట్ మరో మారు రుజువు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక కేంద్రంలోని బీజేపీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు కుట్రపూరిత దోరణితో వ్యవహరించడం బాధాకరం అన్నారు. కనీస ఆధారాలు కూడా లేని కేసులో ఎంఎల్సీ కవితను ఇరికించడం ద్వారా కెసిఆర్ కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీని ఇబ్బందిపెట్టాలని చూశారని , ఐదు నెలలుగా జైలులో పెట్టి మానసిక వేదనకు గురిచేశారని అయినప్పటికీ సుప్రీం కోర్టు ఆదేశాలతో చెక్కు చెదరని మనోధైర్యంతో కవిత బయటకు రాబోతుందన్నారు. రాజకీయాలను రాజకీయంగానే ఎదుర్కోవాలని మహిళను కనీసం ఆధారం కూడా లేకుండా కేసుల్లో ఇరికించడం ద్వారా కక్షపూరిత రాజకీయాలకు పాల్పడటం మంచిది కాదని ఇది ఏ పార్టీకి కూడా మంచి పద్దతి కాదని హితవు పలికారు. సుప్రీం కోర్ట్ బెయిల్ మంజూరు చేసినా కొన్ని రాజకీయ పార్టీలు వాటి ప్రతినిధులు జిర్ణించుకోలేక నోటికి వచ్చినట్లు ఆరోపణలకు దిగడం సిగ్గు చేటని పేర్కొన్నారు. విమర్శలు చేస్తున్న పార్టీల నాయకుల ఇళ్లలోని మహిళలకు ఇదే పరిస్థితి ఎదురైతే ఇలాగే వ్యవహరిస్తారా అనీ ప్రశ్నించారు. ఎన్నటికైనా నిజం నిప్పులాంటిదని న్యాయమే గెలుస్తుందని ధిమా వ్యక్తం చేసారు....

## హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ కూటమిని గెలిపించండి : వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




బాలానగర్ పరిశ్రమ హెచ్.ఏ.ల్ లో ఈ నెల 30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో భాగంగా హెచ్.ఏ.ల్ సౌత్ గేట్ వద్ద హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ గేట్ మీటింగ్ జరిగింది. యూనియన్ అధ్యక్షులు వేంకటాద్రి, హానరబుల్ ప్రెసిడెంట్ విజయప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు మాట్లాడతు గతం లో బి.యం.యస్ యూనియన్ నాయకులు ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయటం లో విఫలమయ్యారని, గత ఎన్నికల్లో గెలిచిన తరువాత కార్మికుల సమస్యలు పరిష్కరించటం లో గోరంగా విఫలం చెందారని, 2 సంవత్సరాల 10 నెలలు కాలక్షేపం చేసి ఇప్పుడు మళ్ళీ ఓట్లు అడగడానికి వస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండకట్టారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ మెనేజ్మెంట్ కు అనుకూలంగా వ్యవహరిస్తుంది అని కార్మిక చట్టాలను మార్చాలని చూస్తుంది అని వారు తెలిపారు.హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ను గెలిపిస్తే కార్మికులు ఎదురుకుంటున్న సమస్యల ను యాజమాన్యం తో చర్చించి పరిష్కరిస్తామని, రాబోయే 2027 వేజ్ రెవిజన్ ను మంచిగా చేస్తామని.హైదరాబాద్ లోకల్ డివిజన్లో ఉన్న కార్మికుల సమస్యలు,మహిళా కార్మికుల సమస్యల తో బాటు ఫిసికల్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయిస్ ప్రాబ్లెమ్ సాల్వ్ చేస్తామని వాగ్దానం చేసారు. సీనియర్ నాయకులు శాస్త్రి, బి.యన్ సుదర్శన్, సుబ్రహ్మణ్యం మాట్లాడుతు ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ను ఈ ఎన్నికల్లో మషాల్ గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గణేష్, సిబ్గతుల్లాహ్, ప్రవీణ్, చంద్రావు నాయక్,సురేష్,రాంచందర్, వెంకటపతి,అన్వర్, జోగారావు, సునీత,లత,నీలవేణి,బాబీ, సుధీర్,కుతాది కృష్ణా,అనిల్ రెడ్డి,గ్యానేశ్వర్, కృష్ణా బాబు, సుందర్రాజు, అశోక్, ప్రభాకరరెడ్డి ఆంజనేయులు, నాగార్జున,సింహాచలం, వెంకటేష్,రాఘవేంద్ర,షుకూర్, పురుషోత్తం,నవీన్, శ్రీకాంత్, విజయలక్ష్మి,షాబుద్దీన్, దీప్రాజ్, రమణ,అజయ్,ఇతర కార్యవర్గ సభ్యులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిజిఎస్ఆర్టిసి కూకట్ పల్లి డిపోలో ఉద్యోగుల నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




తెలంగాణ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు ఆర్థిక పరమైన, పని భారం పైన, రెండు వేతన సవరణలు అలాగే ప్రభుత్వంలో విలీనం ప్రభుత్వ ఉద్యోగులు తో సమాన వేతన సవరణ, కండక్టర్ ల పై మహాలక్ష్మి టికెట్ల పనిభారం, ఇతర సమస్యల పైన నల్ల బ్యాడ్జి లు పెట్టుకొని నిరసన తెలిపిన కూకట్పల్లిలో జేఏసీ నాయకులు.

## బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యుడు నిర్లక్ష్యం..బాలుడి మృతి..

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ



సర్కారు దవాఖానలో వైద్యుల నిర్లక్ష్యం రోగుల పాలుట శాపంగా మారింది. బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ బాలుడు వైద్యుల నిర్లక్ష్యం వల్ల మృతి చెందడంతో కుటుంబ సభ్యులు వైద్యుల నిర్లక్ష్యానికి నిరసిస్తూ మంగళవారం ఆస్పత్రి ఆవరణలో ఆందోళన చేపట్టారు. బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రం పరిధిలోని పిట్లం మండలం కాటేపల్లి గ్రామానికి చెందిన శంకర్- కృష్ణవేణి దంపతుల కుమారుడు హేమంత్ (మూడు) కు తీవ్ర జ్వరం రావడంతో సోమవారం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. కేవలం గ్లూకోస్ పెట్టి వదిలేసారని, ఎలాంటి ట్రీట్మెంట్ చేయలేదని తండ్రి ఆరోపించారు. రాత్రి వైద్యులు ఎవరు పట్టించుకోకపోవడంతో మంగళవారం ఉదయం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్ళమన్నారు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చి న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. తమ నిర్లక్ష్యం ఏమీ లేదని వైద్యులు వెల్లడిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ నిర్లక్ష్యం ఓ చిన్నారి ప్రాణాన్ని బలిగొనడాన్ని పలువురు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ సంఘటనపై క్షేత్రస్థాయిలో పకడ్బందీగా విచారణ చేపట్టి, బాధ్యులపై శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కోరుతున్నారు.

## ఎడపల్లిలో బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు





టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు లభించడంతో టీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. ఈమేరకు ఎడపల్లి మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకొని స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అకారణంగా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసి జైలుకు పంపారని సుప్రీంకోర్టులో వాదనలు విన్న న్యాయమూర్తులు ఎమ్మెల్సీ కవితకు బెల్ మంజూరు చేయడం చివరకు న్యాయమే గెలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రెడ్డి, నాగరాజు, ముత్తెన్న, లాయక్, షేక్ బాబా, మహబూబ్, మల్కాస్వామి, శ్రీధర్, ప్రవీణ్, బిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ్మాస్వామి వారిని దర్శించుకోవడం భాగ్యం

- జీవితంలో గొప్ప అనుభూతిని కలిగించిందిలిచాలా ఆనందంగా ఉంది.
- మళ్లీ వచ్చి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుంట
- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ





టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి

మంగళవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్టుదేవ్ వర్మ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ్మాస్వామి వారిని దర్శించుకున్నారు. రాష్ట్ర గవర్నర్ కు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య, రాష్ట్ర దేవాదాయశాఖ, సమాచార పౌర సంబంధాల శాఖల కమీషనర్ ఎం.హను మంతరావు, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్ గవర్నర్ కు పూల మొక్కలు బహుకరించి స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్ వెంట గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.వెంకటేశం, జాయింట్ సెక్రట రీ జె.భవానీ శంకర్, ఉన్నతాధికారులున్నారు. తొలుత రాష్ట్ర గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. వేద పండితులు, అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా స్వామి వారి పుష్కరిణి వద్ద స్నాన సంక ల్పన గావించారు. అఖండ జ్యోతి దీపారాధన చేసి మొక్కు టెంకాయ సమర్పించారు. తూర్పు రాజగోపురం ద్వారా గవ ర్నర్ ఆలయంలోనికి ప్రవేశించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏ.భాస్కర్ రావు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు, వేద పండితులు ఆలయ సంప్రదాయంతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. గవర్నర్ ధ్వజ స్తంభం వద్ద మొక్కి తదు పరి స్వామి వారి అంతరాలయంలో అర్చన పూజలు నిర్వహిం చారు. దర్శనానంతరం గవర్నర్ కు మహా మండపంలో వేద మంత్రాలతో వేదాశ్వీరచనం గావించడం జరిగింది. రాష్ట్ర దేవాయదాయ శాఖ కమిషనర్ గవర్నర్ ను శాలువాతో సత్కరించారు. కార్యనిర్వహణ అధికారి స్వామి వారి మెమెం టోను అందచేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నర్సింహ్మామూర్తి స్వామి వారి ప్రసాదాన్ని గవర్నర్ కు అందచేశారు. అనంతరం దేవాలయం బయట ఉన్న మీడియాతో రాష్ట్ర గవర్నర్ మాట్లాడారు. తాను యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ్మాస్వామి వారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, మర్చిపోలేని అనుభూతి పొందానని అన్నారు. ప్రజలందరూ బాగుండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. మళ్లీ ఒకసారి స్వామి వారి దర్శనానికి వస్తానని అన్నారు.



## దూపల్లిలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

## పల్లకిసేవ నిర్వహించిన యాదవ సంఘం





టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

శ్రీ కృష్ణాజన్మాష్టమి సందర్భంగా రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామంలో యాదవ కులస్తులు శ్రీ కృష్ణుని విగ్రహాన్ని పల్లకిలో ఉంచి పల్లకిసేవ నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలో యాదవ సంఘ అధ్యక్షుడు లింగం యాదవ్, సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన పల్లకిసేవలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని భజన కార్యక్రమం చేపట్టారు. యువతులు రాధ వేషధారణలో కోలాటం ఆడి నృత్యాలు చేశారు. అనంతరం గ్రామ ప్రధాన కూడలిలో ఉట్టికొట్టే కార్యక్రమం చేపట్టారు. యువకులు ఉట్టికొట్టేందుకు పోటీపడ్డారు. అలాగే యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న

## మధిర వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయ్ చంద్ర

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల పరిధిలో రైతువేదిక బోనకల్ నందు రైతు నేస్తం వీడియో కాన్ఫెరెన్సు ద్వారా మంగళవారం రైతులకు ప్రస్తుత సీజన్ లో సాగు చేస్తున్న పంటలలో తీసుకోవ లసిన తగు జాగ్రత్తలు శాస్త్రవేత్తల ద్వారా తెలి యజేయడం జరిగింది. ఈ రైతు నేస్తం కార్యక్రమానికి మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్. విజయ చంద్ర, హాజరయ్యారు. వరి ప్రస్తుతం పిలక దశలో ఉంది, ఈ దశలో బాక్టీరియా ఆకు ఎండు తెగులు సోకే ప్రమాదం ఉంది, నివారణకు 0.2 గ్రాములు ప్లాంటోమైసిన్ లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చెయ్యాలి. పత్తి,ప్రస్తుతం పత్తి పంట మొగ్గ వేయు దశలో ఉంది, అధిక వర్షాల వలన పొలంలో నీరు నిలిచినట్లు అయితే వెంటనే కాల్వల ద్వారా మురుగు నీరు తీసివేయాలి. ఎండు తెగులు గమనించినట్లైతే 3 గ్రాములు కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటర్ నీటికి కలిపి మొక్క మొదులు తడిచేలా పిచికారీ చెయ్యాలి. వీడియో కాన్ఫెరెన్సు అనంతరం ఏడీఏ విజయ చంద్ర, రైతు రుణమాఫీ పై రైతులకు ఉన్నటువంటి సందేహాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కొండూరి విజయ భాస్కర్ రెడ్డి, ఏఈవోలు మరియు రైతులు పాల్గొన్నారు

## పంటల సాగుకు రైతులకు అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త–మోతె

కోదాడ మోతె రైతులు పండించే పంటల సాగు చేసే పద్ధతులను ప్రయోజనాలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు మంగళ వారం మండల కేంద్రం లోని రైతు వేదికలో నిర్వహించిన పి జి అల్వాల సికింద్రాబాద్ విద్యార్థులు పలు పంటల పై అవగాహన కల్పించారు ప్రతి పంటలు వేసే పద్ధతి నీటి వనరులు ఏ సమయం లో ఏ పంటలు వేయాలి వేసిన పంటను ఎట్లా సంరక్షణ చేయాలి ఎలాంటి విత్తనాలు వేయాలి ఎరువులు ఏ మోతాదులో వేయడం వల్ల అధిక దిగుబడులు వస్తాయి అనే అంశాలను కొన్ని చిత్ర పటాలను వేసి అవగాహన కల్పించారు గ్రామ చిత్ర పటాలను ప్రదర్శించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో కే వి కే శాస్త్రవేత్తలు నరేష్ ఆదర్శ్ సంతోష్ మండల వ్యవసాయ అధికారి బైరెడ్డి అరుణ రైతులు మైనం పాటి గుర్వారెడ్డి సామ పెద వెంకట్ రెడ్డి కట్ల వెంకట్ రెడ్డి చిన్న వెంకట్ రెడ్డి కొమ్ము లింగరాజు. లింగారెడ్డి భిక్ష పతి రెడ్డి యాదమ్మ ఏ ఇ ఓ లు రేష్మా నరేందర్ విద్యార్థులు హన రేచల్ ఈషా స్నేహ అంజలి సుస్మిత శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన

## కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం



టైమ్స్ ఆఫ్ వార్త–బాన్సువాడ

ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం ఈరోజు బాన్సువాడ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేయడం జరిగింది..నూతనంగా బదిలీపై వచ్చిన ప్రిన్సిపాల్ అసద్ ఫారూఖ్ తో కలిసి కళాశాలలోని తరగతి గదులను పరిశీలించడం జరిగింది..తదనంతరం కళాశాల అధ్యాపక బృందంతో మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం సార్ మాట్లాడుతూ... విద్యార్థినులకు చక్కటి విద్యను అందించాలని, అడ్మిషన్ల తేదీని పెంచడం జరిగింది. అందుకని కళాశాలలో అడ్మిషన్లు ఇంకా పెంచే విధంగా కృషి చేయాలని, అలాగే విద్యార్థులకు మంచి ఉత్తమ ర్యాంకులు సాధించే విధంగా కృషి చేయాలని అధ్యాపకులను కోరారు. ఇప్పటివరకు కళాశాలకు అకాడమిక్ పరంగా కానీ క్రమశిక్షణ పరంగా కానీ మంచి పేరు ఉంది అది ఇలాగే కొనసాగాలని నూతన ప్రిన్సిపాల్ అసద్ ఫారుక్ ని కోరడం జరిగింది. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. టీ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అసద్ ఫారూఖ్ ,కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## యునైటెడ్ పెన్షన్ స్కీం తీసుకురావడానికి స్వాగతిస్తున్నాం

## బిజెపి కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి చందూరి హనుమల్లు యాదవ్



టైమ్సో ఆఫ్ వార్తు– బాన్సువాడ

యునైటెడ్ పెన్షన్ స్కీమ్ (యు,పి,ఎస్) తీసుకవరవాడని స్వాగతిస్తున్నాం ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం కొత్తగా యునైటెడ్ పెన్షన్ స్కీమ్ యుపిఎస్ ను ప్రకటించింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలపై కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో శనివారం సమావేశమైన ఈ కేబినెట్ పలు కీలక తీర్మానాలనుఆమోదించింది. కేబినెట్ ఆమోదం పొందిన తీర్మానాల్లో ఒకటి– యూపీఎస్. ఈ పథకం వచ్చే 2025–26 ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి అంటే ఏప్రిల్ 1వ తేదీన దేశవ్యాప్తంగా అమలులోకి వస్తుంది. దేశవ్యాప్తంగా 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రయోజనంకలుగుతుంది. ఎన్‌పీఎస్ కంటే భిన్నం..2024పదవీ విరమణ చేసిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ర్థిక ప్రయోజనాలను కల్పించడానికి ప్రస్తుతం ఎన్‌పీఎస్ అమలులో ఉంది. దీనికంటే మరింత మెరుగ్గా వారికి ఆర్థిక ప్రయోజనాలను కల్పించేలా యూపీఎస్‌కు రూపకల్పన చేసింది కేంద్రం. ఉద్యోగులకు ఒకే సారి రెండు పెండింగ్ డీఏల విడుదల. పదవీ విరమణ చేయడానికి చివరి 12 నెలల్లో సదరు ప్రభుత్వ ఉద్యోగి తీసుకున్న జీతంలో యావరేజ్ బేసిక్ శాలరీ ఆధారంగా కేంద్రం ఈ కొత్త పెన్షన్ విధానాన్ని రూపొందించింది. యావరేజ్ బేసిక్ వేతనంలో 50 శాతం మొత్తాన్ని యూపీఎస్ ద్వారా గ్యారెంటీ పెన్షన్‌గా అందిస్తుంది. యూపీఎస్ అమలు విషయంలో ఉ ద్యోగులు పని చేసిన కాలాన్ని మూడు కేటగిరీలుగా విభజించింది. 25 సంవత్సరాలకు పైగా సర్వీసు ఉన్న వారు, 10 నుంచి 25 సంవత్సరాలు, 10 సంవత్సరాల సర్వీస్ ఉన్న వాళ్లుగా కేటగిరి చేసింది. పింఛన్ అమలులో దీన్ని ప్రాతి పదికగా తీసుకుంటుంది. రూ.10 వేల కనీస పెన్షన్.. పదేళ్ల వరకు సర్వీస్ కాలం ఉన్న వారికి దామాషా పెన్షన్ సౌకర్యాన్ని కల్పిస్తుంది. 10 నుంచి 25 సంవత్సరాల మధ్య సర్వీస్ ఉండి పదవీ విరమణ చేసిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు యూపీఎస్ కింద ప్రతి నెలా 10,000 రూపాయల మొత్తాన్ని గ్యారంటీ పెన్షన్‌గా అందుతుంది. కుటుంబ సభ్యులకు. పదవీ విరమణ చేసిన ఉద్యోగి మరణించిన తరువాత కుటుంబ సభ్యులకు అందజేసే పింఛన్ మొత్తాన్ని 60 శాతం వరకు పెంచింది. అంటే సదరు ఉద్యోగి చివరిగా తీసుకున్న పెన్షన్ మొత్తంలో 60 శాతం మొత్తాన్ని గ్యారంటీ పెన్షన్‌గా కుటుంబ సభ్యులకు చెల్లిస్తుంది కేంద్ర ప్రభుత్వం డీఏలతో కలిపి..రిటైర్ అయిన ప్రతి ఉద్యోగికీ డీఏ మొత్తాన్ని చెల్లిస్తుంది. పారిశ్రామిక రంగంలో పని చేస్తోన్న ఉద్యోగుల వేతనాలను పెంచడానికి అనుసరించే ప్రైస్ ఇండెక్స్‌ను దీనికోసం పరిగణనలోకి తీసుకుంటుంది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
28-08-2024
7

## ద్వాదశ జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

శుభ శ్రావణమాసం 23వరోజుఅయ్యప్ప ఆలయంలో ఉన్న 12 జ్యోతిర్లింగాలకు అంగరంగ వైభవంగా రుద్రాభిషేకం క్షీరాభిషేకంపంచామృతాభిషేకాలతో అభిషేకాలకు వచ్చిన అమ్మ స్వాములు అయ్య స్వాముల తోటి ఆలయ పూజారులు వేదమంత్రాలతోటి అభిషేకములు 23వరోజుచేయించడంజరిగినవి. ఇదేవిధంగా రోజు ఉదయం ఏడు గంటలకు అభిషేకము లు ప్రారంభం అవుతుంది . అమ్మ స్వాములు, అయ్యా స్వాములు ఇంకా పెద్ద ఎత్తున రాగలరని ఆలయ కమిటీ తరఫున ఆలయ అధ్యక్షుడు ముదిరెడ్డి విట్టల్ రెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్వాములు, ఆలయ కమిటీ ప్రతినిధులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఘు నాయకుడు ప్రవీణ్ గౌడ్ సంతాప సభ



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ పట్టణానికి చెందిన ప్రవీణ్ గౌడ్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన బీసీ విద్యార్థి సంఘం నాయకులు ప్రవీణ్ గౌడ్ సంతాప సభను పలు విద్యార్థి సంఘం నాయకులు ఠాగూర్ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. విద్యార్థి సమస్యలపై అనుక్షణం పోరాటం చేసే తమ సహచర విద్యార్థి సంఘు నాయకుడు మరణాన్ని జన్మించుకోలేని విద్యార్థి సంఘాలు నివాళులు అర్పిస్తూ, సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘు నాయకులు, కార్యకర్తలు ,తదితరులు, పాల్గొన్నారు.

# వార్తలు రాసే వాడే జర్నలిస్ట్

## నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరగనివ్వం



**రాష్ట్రంలో 25 వేల మంది జర్నలిస్టులు**

**జర్నలిస్టుల సమస్యలు త్వరలో పరిష్కారం...**

**గతంలో కొందరు అక్రిడేషన్ కార్డులు అమ్ముకున్నారు**

**అక్రిడేషన్ కార్డుకు హెల్త్ కార్డులకు సంబంధం లేదు**

**జర్నలిస్టులకు, పత్రికలకు స్పష్టమైన విధానం తెస్తాం**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి స్పష్టీకరణ.వార్తలు రాసే వాడే నిజమైన జర్నలిస్టు అని తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. వార్తలు రాయకుండా అక్రిడేషన్ కార్డులు కొనుగోలు చేసిన వారు జర్నలిస్టులు ఎలా అవుతారన్నారు. అక్రిడేషన్ కార్డులు ఉన్నా, లేకున్నా వార్తలు రాసే జర్నలిస్టులంతా సమానమేనని వివరించారు. త్వరలో జర్నలిస్టులకు మంచి రోజులు రాబోతున్నట్లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మంగళవారం ఆయన సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులు ఆయనకు పూలబొకే తో స్వాగతం పలికి, శాలువాలతో సన్మానించారు. జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ సమస్యలున్న మాట వాస్తవమన్నారు. గతంలో ఏ ప్రభుత్వము జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారించారని తెలిపారు. త్వరలో రాష్ట్రంలోని సీనియర్ జర్నలిస్టులతో కమిటీని ఏర్పాటు చేసి చిన్న పెద్ద పత్రికల మధ్య ఉన్న సమస్యలు, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయబోతున్నట్లు తెలిపారు. తదుపరి అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాల వంటి వాటిపైన స్పష్టతను ఇవ్వబోతున్నట్లు వివరించారు. గతంలో కొందరు వార్తలు రాయకుండానే జర్నలిస్టులుగా చలామణి అవుతున్నారని అన్నారు. మరి కొందరు డబ్బులు పెట్టి అక్రిడేషన్ కార్డులను కొనుగోలు చేసిన సంఘటనలు రాష్ట్రంలో చాలా ఉన్నాయని తెలిపారు. అందుకే నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా త్వరలో ఒక కమిటీని నియమించి సమస్యలన్నింటిని కొలిక్కి తెస్తామని స్పష్టం చేశారు. ఇకముందు జర్నలిస్టుల అక్రిడేషన్లు, చిన్న పెద్ద పత్రికల మధ్య తేడాలు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పత్రికల సర్కులేషన్ బట్టి అక్రిడేషన్ కార్డుల సంఖ్య పెరుగుతుందే తప్ప అన్ని పత్రికలు, జర్నలిస్టులు అంతా సమానమేనని వివరించారు. రాష్ట్రంలో 25 వేల మంది జర్నలిస్టులు పనిచేస్తున్నట్లు తెలిపారు. అక్రిడేషన్ కార్డులకు, హెల్త్ కార్డులకు, ఇంటి స్థలాలకు సంబంధం లేదని వివరించారు. గత ప్రభుత్వం 700 కోట్ల రూపాయలు ఆరోగ్యశ్రీ పథకంలో బకాయిలు పెట్టినందున ప్రైవేటు ఆస్పత్రులు జర్నలిస్టులను పట్టించుకోవడం లేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో వారి బకాయిలు చెల్లిస్తుందన్నారు. విలేకరుల సమావేశంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి



**అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సత్తయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్రంలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రేషన్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మోటపలుకుల సత్తయ్య డిమాండ్ చేశారు. స్థానిక వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో మంగళవారం మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేషన్ డీలర్లు చాలీ చాలని కమీషన్లతో ప్రజలకు సేవలందిస్తున్నారని, ప్రభుత్వం చెల్లిస్తున్న కమీషన్ గదుల అద్దెకు, దుకాణాల నిర్వహణకు సరిపోవడం లేదని దీని మూలంగా డీలర్లు తీవ్ర ఇబ్బందులు పడుతూ, కాలం వెల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా డీలర్లకు క్వింటాలు బియ్యానికి 300 రూపాయల కమీషన్ తో పాటు 5 వేల రూపాయల గౌరవ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వం పలు కార్యక్రమాలను చేపట్టేందుకు కార్యచరణ రూపొందించిందని, డీలర్లందరు ఐక్యంగా ఉండి, రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు కార్యక్రమాలకు భారీ సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఆనంతరం జిల్లా అధ్యక్షుడు సత్తయ్యతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు మహేందర్ లను మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆరుముళ్ల పోషం, జిల్లా కోశాధికారి రావికంటి కిషన్, మండల అధ్యక్షుడు కల్లోజు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి టి కమల్, కోశాధికారి రాచర్ల అనిల్, మండల డీలర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత కు బెయిల్ రావడం పట్ల బీఆర్ఎస్ కార్యకర్తల సంబరాలు



**బిఆర్ఎస్మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి ( పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడం పట్ల. బి.ఆర్.ఎస్. శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే ,లిక్కర్ స్కామ్ లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను గత ఐదు నెలల క్రితం ఈ.డి అధికారులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బీ.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలి

### ఎమ్మార్వోకి వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు తడక మళ్ళ రవికుమార్

టైమ్స్ అఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రవికుమార్ కోరారు.మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి తహశీల్దార్ కంట్లమయ్యకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలని, తుంగతుర్తి విద్య, వైద్యం, రవాణా ఇలా అన్ని రంగాల్లో వెనుకబడిందని, తుంగతుర్తి ప్రాంత అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరిస్తూ నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు కోసం స్థానిక ఎమ్మెల్యేను, జిల్లా కలెక్టర్ ను కలవనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బొంకూరి మల్లేష్, బొజ్జ సాయికిరణ్,గడ్డం సోమేష్, కొండగడుపుల వెంకటేష్, తడకమళ్ళ మల్లికార్జున్,



పడమటి మధు, బొంకూరి నాగరాజు, చింతకుంట్ల సురేష్, తడకమల్ల మధు, కడియం గోపి , కొండగడుపుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కోటప్గల్ గురుకుల కళాశాలలో రేపు స్పాట్ అడ్మిషన్స్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రం పరిధిలోని పెద్ద కొడంగల్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో రేపు బుధవారం స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ ప్రిన్సిపల్ సునీత మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీసీ మొదటి సంవత్సరానికి సంబంధించి ఎస్సి ఆరు, ఎస్సీ క్రిస్టియన్ ఒకటి, మైనార్టీ 1, సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తి, అర్హత, కలిగిన విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

TIMES OF VARTHA (28-08-24)D_times of varha main (13-2).qxd 8/28/2024 6:38 AM Page 8



## అనారోగ్యంతో ఉన్న పేద ఆర్యవైశ్యునికి ఐవిఎఫ్ ఆర్థిక సాయం..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ జగద్గిరిగుట్ట చంద్రగిరి నగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు నిర్వహించుకుంటున్న సిద్దిపేట జిల్లా దుబ్బాక కు చెందిన కూకట్ పల్లి నిజాంపేట్ నివాసి పేద ఆర్యవైశ్య కుటుంబీకుడు శర్విరాల శ్రీనివాస్ కు ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త అదేశాలమేరకు ఐ వి ఎఫ్ తెలంగాణ యువజన విభాగం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేస్తూ చేయూతనిచ్చారు. మంగళవారం సంస్థ సభ్యులు ఆసుపత్రికి వెళ్లి శ్రీనివాసును పరామర్శించి సుమారు రూ.33,500/- నగదును అందజేస్తూ ధైర్యంగా ఉండాలంటూ సూచించారు. ఎలాంటి అవసరం ఉన్న చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కట్టా రవికుమార్ మాట్లాడుతూ నిరుపేద అయిన శ్రీనివాస్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తుండగా గత కరోనాలో అతని భార్య లక్ష్మి మృతి చెందగా ఇద్దరు కుమార్తెలతో జీవిస్తున్న శ్రీనివాస్ కు లివర్ సంబంధించిన వ్యాధి సోకిందని, విషయం తెలుసుకున్న శ్రీనివాస్ తండ్రి మనోవేదనతో ఇటీవల మృతి చెందడం మరింత బాధాకరం అన్నారు. నిరుపేద అయిన శ్రీనివాస్ కు ఐ వి ఎఫ్ తోడ్పాటు అందించామన్నారు. కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ సెక్రటరీ మార్తా వీరేందర్ గుప్తా, ఐ వి ఎఫ్ జగద్గిరిగుట్ట యూత్ ప్రెసిడెంట్ కాపర్తి నాగరాజు గుప్తా, బీజ్జల ఉపేందర్ గుప్తా, ఎల్లకొండ జయకుమార్ గుప్తా పాల్గొన్నారు...

## ఆర్థిక ఇబ్బందులతో పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల పరిధి గోరంట్ల సమీపాన చౌళ్ల తండాకు చెందిన గ్రామపంచాయతీ శానిటేషన్ డ్రైవర్ భూక్య నవీన్ ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.చాలీచాలని జీతంతో కుటుంబ పోషణ భారంగా మారటం, మరోవైపు ఆర్థిక సమస్యలతో మానోవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డట్లు కుటుంబీకులు అనుమానించారు. నవీన్ ఆత్మహత్యతో కుటుంబం కన్నీరు మున్నీరై విలపించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బాన్సువాడ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని పాత బాన్సువాడ హనుమాన్ మందిర్ ఆలయంలో కొలువుదీరి ఉన్న రాధాస్వామి మందిరంలో మంగళవారం బాన్సువాడ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు గోపికలు శ్రీకృష్ణుని వేషాధారణ ధరించి డీజే శ్రీకృష్ణుని పాటలతో పాత బాన్సువాడ హనుమాన్ మందిరం నుండి ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ,ప్రసాద, నైవేద్యాలు సమర్పించి రాధాస్వామి కృపకు పాత్రులయ్యారు. అనంతరం భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ యాదవ సంఘం అధ్యక్షుడు మట్ట సాయిలు యాదవ్, ప్రతినిధులు దత్తు యాదవ్, రమేష్ యాదవ్ తో పాటు యాదవ సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో సహ కుటుంబ సమేతంగా హాజరై రాధాస్వామి కృపకు పాత్రులయ్యారు.

## రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మను సింఘ్వీ

**న్యూఢిల్లీ:** తెలంగాణ రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసింది. కాంగ్రెస్ తరఫున అభిషేక్ మను సింఘ్వీ, ఇండిపెండెంట్ గా పద్మరాజన్ నామినేషన్ దాఖలు చేశారు. ఎంఎల్ఏ లు బలపరచకపోవడంతో పద్మరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురయింది. దీంతో రాజ్యసభ సభ్యుడిగా సింఘ్వీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సింఘ్వీ తరపున కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నిరంజన్ ఎన్నికల అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకున్నారు. అభిషేక్ సింఘ్వీ రెండు దఫాలుగా(2006, 2018) రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. ఈ ఏడాది హిమాచల్ ప్రదేశ్ నుంచి రాజ్యసభకు పోటీ చేసి బిజెపి చేతిలో ఓడిపోయారు. తెలంగాణ నుంచి స్థానిక నాయకులు రాజ్యసభ సీటు కోసం కొందరు ప్రయత్నించినా కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనకే అవకాశం కల్పించింది.

# కలకత్తా ట్రైనీ డాక్టర్‌పై అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

- మహిళలను రక్షించడంలో విఫలమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- ఆర్థిక వైద్య కళాశాల ప్రిన్సిపాల్ పై పూర్తి విచారణ జరిపించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శి ఎద్దు రాహుల్




టైమ్స్ఆఫ్ వార్త-పర్వతగిరి:

పర్వతగిరి మండలంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో కోల్ కత్తా ట్రైనీ డాక్టర్ పై హత్యాచారం చేసిన నిందితులను తక్షణమే ఉరితీయాలని డిమాండ్ చేస్తూ, వి వాంట్ జస్టిస్ అనే నినాదాలతో విద్యార్థులతో కళాశాల నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు 200 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ పాల్గొనీ, మాట్లాడుతూ.....గత వారం ఆగస్టు 9వ తేదీన కోల్‌కత్తాలోని ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచార ఘటన యావత్ దేశాన్ని షాక్‌కి గురి చేసిందన్నారు. ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్, ఆస్పత్రిలో ట్రైనీ పీజీ డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న 31 ఏళ్ల యువతిపై అత్యంత దారుణంగా అత్యాచారం, చేసి హత్య చేశారన్నారు. నైట్ డ్యూటీలో ఉన్న వైద్యురాలి మృతదేహం శుక్రవారం తెల్లవారు జామున కాలేజ్ సెమినార్ హాలులో కనిపించిందన్నారు. ఈ మృతదేహన్ని పోస్టుమార్టం చేసిన నివేదికలో ఆమె పెదవులు, గొంతు, ముఖంపై గాయాలు ఉండటమే కాకుండా ఆమె కళు, నోరు, ప్రైవేట్ భాగాల నుంచి రక్తస్రావం అయినట్లు నివేదికలో తేలిందన్నారు. ఇదే కాకుండా ఆమె శరీరంలో 150 మిల్లిగ్రాముల వీర్యం గణనీయమైన స్థాయిలో కనిపించినట్లు పోస్టుమార్టం నివేదికలో తెలిసిందన్నారు. ఈ విషయాన్ని బాధితురాలి తల్లిదండ్రులు హైకోర్టులో వెల్లడించడం జరిగింది. కావున ఇది ముమ్మాటికి సామూహిక అత్యాచారమని, ఈ కేసులో బెంగాల్ ప్రభుత్వం, కోల్‌కతా పోలీసులు నిర్లక్షం చేశారు. కావున ఈ కేసును సిబిఐకి అప్పగించి, వైద్యురాలు కుటుంబంకు న్యాయం చేసి, దోషులను పట్టుకోని కఠినంగా శిక్షించాలనీ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కార్యదర్శి ఎద్దు రాహుల్ మాట్లాడుతూ.... ఆర్.జి.కార్ మెడికల్ కాలేజీ/హాస్పటల్‌లో అగంతకులు నైట్ డ్యూటీలో ఉన్న ఒక మహిళా వైద్యురాలిని అత్యాచారం చేసి, హత్య గావించారు. ఈ సంఘటనలో కేవలం ఒకరో, ఇద్దరో వ్యక్తుల ప్రమేయం కాకుండా ఆ కాలేజీలో ఉన్నత స్థానాల్లో ఉన్న అధికారులు, సంఘ వ్యతిరేక శక్తులో కుమ్మకై డ్రగ్స్, సెక్స్ రాకెట్ నిర్వహిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయని అన్నారు. నిషేధించిన డ్రగ్స్ వాడుతున్న కాలేజీ యజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన జరిగిందనీ, ఇక ఇలాంటివి జరగకుండా తగిన చర్యలు తీసుకుని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల గర్ల్స్ కన్వీనర్ శ్రీజ మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా, మహిళలకు రక్షణ లేకుండా పోయింది. ప్రజలను




కాపాడే డాక్టర్లకు హాస్పిటల్స్ లో సైతం రక్షణ లేకుండా పోయిందనీ, ఇదేనా మన స్వాతంత్రం అని ప్రశ్నించారు. ఇలా అయితే పోలీసులకు, లాయర్లకు, ప్రభుత్వ ఆఫీసర్లకు, విధుల్లో ఉన్న డాక్టర్లకు సైతం ప్రభుత్వం రక్షణ కల్పించాలన్నారు. పైశాచిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థిని (మౌనిత) కుటుంబానికి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల కమిటీ రమ్య శ్రీ, అద్విక, దీక్ష, నాయకులు ఉల్లెంగుల సిద్దు, దామసాని సంతోష్ కుమార్, రమాసాని సుమంత్, రాచా ప్రదీప్, ముదురుకోళ్ల అభి, వేల్పుల చరణ్, మండల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ పైలట్స్ నూతన వ్యవసాయ ఉత్పత్తి దారులతో సంఘాల బలోపేతం

- టేస్కాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు



టైమ్స్ఆఫ్ వార్త-ఐనవోలు:

హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం రాంనగర్ గ్రామంలోని రైతు వేదికలో నాబార్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా వివిధ రైతు సంఘాలకు, పంటలకు పిచికారి చేసే వ్యవసాయ డ్రోన్స్ నీ పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, నాబార్డ్ సీజిఎం సుశీల చింతల ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు పిచికారి చేసే సమయంలో రసాయనాలకు ఎక్కువ రైతు గురై, అనారోగ్య ప్రమాదాలు ఎదుర్కుంటున్నారనీ అది దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఆత్మ



నిర్బర్ భారత్ అభియాన్ మిషన్ లో భాగంగా వ్యవసాయ మౌలిక సదుపాయాల నిది ద్వారా 3 శాతం వడ్డీ రాయితీ రుణాలను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు వ్యవసాయ డ్రోన్ లను అందజేస్తున్నారు. నాబార్డ్ ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ వారి సహకారంతో పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఈ మండలాన్ని నెక్కొండ, హసన్ పర్తి, జాఫర్ గడ్ రైతు ఉత్పత్తి దారుల సంఘాలను ఎంచుకొని 34.8 లక్షల రుణాలను అందజేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిజీఎం స్వాతి తివారి, నాబార్డ్ డిడిఎం చంద్ర శేఖర్, ఏపీజీవిబి చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఏడీ, ఆర్ఎఆర్ఎస్ ఉమరెడ్డి, సీసీఎస్క్ సీఈఓ నిరజ్, సిఎస్డిఎఫ్ రాజేశ్వర్, వివిధ సంఘాల రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో హైడ్రా కొనసాగాలి

- ఎన్‌ఎచ్ఆర్సి ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

వరంగల్ జిల్లాలో హైడ్రా కొనసాగించాలని, జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సునిల్ కుమార్ చంద్రగిరి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి పూర్తి మద్దతు తెలుపుతూ ఎన్ఎచ్ఆర్ సి కమిటీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం వరంగల్ జిల్లాలో హైడ్రా రావాలని, హైడ్రాకు మద్దతుగా జిల్లా కలెక్టర్ భవనంలో కలెక్టర్ ను కలిసి సంస్థ గురించి వివరించి, వరంగల్ జిల్లాలో జరిగే అవినీతిగా కుంటల కబ్జా, కుంటల కోరుల మీద చర్యలు తీసుకోవాలని, అక్రమ కట్టడాల నిర్మాణాలపై ఉక్కు పాదంతో చర్యలు తీసుకోవాలని, అలాగే ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకుని వెళ్లి, వరంగల్ జిల్లా సమస్యలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎచ్ ఆర్సి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ కుమార్, ఎన్ఎచ్ సీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించి తలపెట్టిన ప్రజాపాలనను వర్ధన్నపేట నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 నుండి 10 రోజులపాటు ప్రజాపాలన కార్యక్రమాలు చేపట్టనుందని, ఇందులో భాగంగా రేషన్ కార్డులు, హెల్త్ కార్డుల కోసం అధికారులు వివరాలు సేకరిస్తారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష అని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కుల్ల యాకాంతం తెలిపారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను జాజిరెడ్డిగూడెం మండలంలోనే ఏర్పాటు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను తుంగతుర్తి నియోజకవర్గంలోని జాజిరెడ్డిగూడెం మండలంలోనే ఏర్పాటు చేయాలని పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వీరపాపయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు జాజిరెడ్డిగూడెం మండలంలో ప్రభుత్వము నుండి మంజూరైన ఏ స్కూల్ కూడా లేదని గురుకుల మోడల్ స్కూల్ లాంటివి కూడా వేరే మండలాలలోకి వెళ్లాయని కావున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నుమండలంలోని ఖాళీ స్థలం మిగిలి కలిగి ఉన్న రామన్నగూడెం రైతు వేదిక దగ్గర నిర్వహిస్తే బడి పిల్లలకు, తల్లిదండ్రులకు మెయిన్ రోడ్డు పక్కన ఉన్నందున రాకపోకలకు సౌకర్యంగా ఉంటుంది.ఇట్టి స్కూల్ ను జాజిరెడ్డిగూడెం మండలానికి మంజూరు చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు,రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి తెలియజేసే విధంగా పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి ఆధ్వర్యంలో కోరారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వీర పాపయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్కల సురేందర్,అడ్వకేట్ సిరిపంగి నరసింహా,అడ్వకేట్ శతకోటి వెంకన్న,బోయిర్ల వెంకటమ్మ,పాముల కృష్ణయ్య, రామకృష్ణ,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక


బుధవారం,
28-08-2024



# బెయిల్ రాగానే అంత అక్కసా?

- కాంగ్రెస్, బీజేపీ ఒక్కటైనట్టు మళ్లీ తేలిపోయింది
- బండి సంజయ్, మహేశ్‌గౌడ్ వ్యాఖ్యలే నిదర్శనం
- మాజీ మంత్రులు వేముల, గంగుల, శ్రీనివాస్‌గౌడ్ మండిపాటు
- వారిద్దరి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :



కర్ణాటకలో వాల్మీకి స్కామ్ జరిగి 5 నెలలైనా నోరుమెదపని బీజేపీ, ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసిన 5 నిమిషాలకే అక్కసు వెళ్లగక్కుతున్నదని బీఆర్ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిలివ్వడంపై హర్షం ప్రకటించింది. బెయిల్ మంజూరు సమయంలో దేశ అత్యున్నత న్యాయస్థానం వ్యక్తపరిచిన అభిప్రాయాలే ఎమ్మెల్సీ కవిత తుది తీర్పు సమయంలో ఉంటాయన్న ఆశాభావం వ్యక్తంచేసింది. ఎమ్మెల్సీ కవిత కడిగిన ము త్యంలా కేసు నుంచి బయటికొస్తారని తేల్చిచెప్పింది. ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయి ల్ మంజూరు అనంతరం మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, వీ శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఢిల్లీలో మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్లు గెల్లు శ్రీనివాస్‌యాదవ్, గజ్జెల నగేశ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగబాలు పాల్గొన్నారు. వాల్మీకి స్కామ్‌పై తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నేతల నోర్లెందుకు మూతపడ్డాయని ధ్వజమెత్తారు. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బు తెలంగాణ కాంగ్రెస్ నేతల ఖాతాల్లో జమయ్యాయని, దీనిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎందు కు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. కవితకు బెయిల్ వచ్చిన 5 నిమిషాల్లోనే అక్కసు వెళ్లగక్కిన బండి సంజయ్ భేషరతుగా న్యాయస్థానానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్, పీసీసీ నేత మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యలు న్యాయవ్యవస్థకు ఉద్దేశాలు ఆపాదించాయని, వారి వ్యాఖ్యలపై ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

### పైశాచిక ఆనందం ఎందుకు?

కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేస్తే కాంగ్రెస్, బీజేపీలు పైశాచిక ఆనందం పొందుతున్నాయని మాజీ మంత్రులు మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు సోనియా, రాహుల్, చిదంబరంకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిందంటే బీజేపీ, కాంగ్రెస్ కలిసిపోయాయని అనుకోవాలా? అని ప్రశ్నించారు. కరీంనగర్‌లో అమృత్ స్కీమ్ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ సృజన్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి సమీపబంధువు కాదా? అని ప్రశ్నించారు.

### ఇంకా చదవల్సిన వార్తలు మద్యం పాలసీ కేసులో కవిత పాత్ర లేదు: కేకే

హైదరాబాద్, ఆగస్టు 27 (నమస్తే తెలంగాణ): ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కవిత పాత్ర లేదని తాను భావిస్తున్నట్టు రాజ్యసభ మాజీ సభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు మంగళవారం నాడిక్కడ తెలిపారు. ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడాన్ని తాను స్వాగతిస్తున్నట్టు చెప్పారు. బెయిలు పొందేందుకు కవిత అర్హురాలని తెలిపారు. రాజకీయంగా ఎన్ని కుట్రలు జరిగినా ఆమె పోరాడిందని, ఆ పోరాటానికి సుప్రీంకోర్టు ద్వారా ఫలితం దక్కిందని పేర్కొన్నారు.

### న్యాయం గెలిచింది: మహేశ్ బిగాల

ఢిల్లీ లిక్కర్ పాలసీతో ఏ మాత్రం సంబంధం లేకున్నా ఎమ్మెల్సీ కవితపై ఈడీ అక్రమ కేసు బనాయించి అన్యాయంగా జైల్లో వేయించడం బాధాకరమని బీఆర్ఎస్ ఎన్నారై కో ఆర్డినేటర్ మహేశ్ బిగాల ఆవేదన వ్యక్తంచేశారు. లిక్కర్ పాలసీలో ఆమెకు ప్రమేయం లేదని, ఇందుకు సంబంధించి ఆమె వద్ద నుంచి ఎలాంటి పత్రాలు, ఆధారాలు లభించలేదని చెప్పారు.

# క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా నిర్వహణ ఉండాలి

- జిల్లాస్థాయి టోర్నీలో భోజన సౌకర్యాల కోసం బాధ్యత వహించాలి
- రాష్ట్ర స్థాయికి ఎంపికైన జిల్లా జట్లకు తప్పనిసరిగా క్రీడా దుస్తులు అందజేయాలి
- కోచ్, మేనేజర్లకు టి ఏ పెంచి ఇవ్వాలి
- నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల ఎస్జీఎఫ్ సమన్వయ సమావేశంలో ఫిజికల్ డైరెక్టర్ల ప్రతిపాదన



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీలలో పాల్గొనే వివిధ క్రీడా జట్లకు తప్పనిసరిగా భోజన వసతితో పాటు మెరుగైన సౌకర్యాలను కల్పించే విధంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహణ కమిటీ బాధ్యత వహించాలని ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లు ప్రతిపాదించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల డీఎస్ఏ స్విమ్మింగ్ పూల్ ప్రాంగణంలో ఉన్న హాల్లో ఉమ్మడి జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహణ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ నాగమణి, కామారెడ్డి జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ హీరాలాల్ సమక్షంలో ఈ సమావేశం జరిగింది. ఇందులో భాగంగా ఇదివరకు మాదిరిగా కాకుండా ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహించే వివిధ టోర్నమెంట్లలో పాల్గొనే క్రీడాకారులకు తప్పనిసరిగా భోజన వసతిని కల్పించాలని అన్నారు. ఈ విషయంలో గతంలో క్రీడాకారులు సరైన సమయానికి భోజనం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయన్నారు. వాస్తవానికి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అత్యధికంగా పేద విద్యార్థులే ఉంటారని, ఇలాంటి క్రీడల నిర్వహణ సమయంలోనైనా భోజన వసతి కల్పించకపోవడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులకు చెందిన ఈ నిధులను వారికోసం ఖర్చు పెట్టే దిశగా కమిటీ ఆలోచించాలన్నారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల అనంతరం రాష్ట్ర స్థాయికి ఎంపికైన జట్లకు తప్పనిసరిగా క్రీడా దుస్తులు అందజేయాలని తెలిపారు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించే జట్లు ఒకే రకమైన క్రీడా దుస్తులు ధరించడంతో రాష్ట్రస్థాయిలో ఒక క్రమశిక్షణ వాతావరణం సంతరించుకుంటుందని ఈ విషయంలో కమిటీ తప్పనిసరిగా క్రీడా దుస్తుల అందించే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఇకపోతే రాష్ట్రస్థాయిలో పాల్గొనే జిల్లా జట్లకు కోచ్, మేనేజర్లుగా వ్యవహరించే వారికి టీ ఏ రూపంలో పారితోషికం విషయంలో గతంలో చాలీచాలని విధంగా ఉండేదని దానిని కొంత పెంచి ఇవ్వాలని తెలిపారు. ఈ సంవత్సరం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహణ కోసం నిధులు పుష్కలంగా ఉన్నందున కనీస ఖర్చుల విషయంలో ఆలోచించాల్సిన అవసరం లేదని పలువురు స్పష్టతను ఇచ్చారు. ఇదిలా ఉండగా జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణ కోసం స్థానికంగా ఉన్న దాతల సహకారాన్ని తీసుకోవాలని, దీంతో పోటీల నిర్వహణ ఖర్చు కొంత మేర భారం తగ్గుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఫిజికల్ డైరెక్టర్లు టీ. విద్యాసాగర్ రెడ్డి, బద్దం గోపిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, రంగా వెంకటేశ్వర్ గౌడ్, నయాబ్ రసూల్, గొట్టిపాటి వెంకటేశ్వరరావు, గంగాధర్, నగేష్, రవీందర్, అశోక్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# టి20 ప్రపంచకప్ కు టీమిండియా ఎంపిక




ముంబై: యుఎఇ వేదికగా జరిగే మహిళల టి20 ప్రపంచకప్ కోసం భారత జట్టును ఎంపిక చేశారు. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా, స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. మెగా టోర్నీ కోసం 15 మందితో కూడిన టీమ్‌ను భారత క్రికెట్ బోర్డు మంగళవారం ప్రకటించింది. అక్టోబర్ 3 నుంచి 20 వరకు యుఎఇలో ఈ వరల్డ్‌కప్ జరుగనుంది. ఇందులో మొత్తం 10 జట్లు పోటీ పడనున్నాయి. జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. చిరకాల ప్రత్యర్థులు భారత్‌పాకిస్థాన్‌లు ఒకే గ్రూపులో ఉన్నాయి. గ్రూప్‌ఎలో భారత్‌తో పాటు పాకిస్థాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, శ్రీలంక జట్లకు చోటు కల్పించారు. గ్రూప్‌బిలో సౌతాఫ్రికా, ఇంగ్లండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, స్కాట్లాండ్ జట్లు స్థానం దక్కించుకున్నాయి. టీమిండియా తన తొలి మ్యాచ్‌ను అక్టోబర్ 4న న్యూజిలాండ్‌తో ఆడనుంది. ఇక రెండో మ్యాచ్‌లో అక్టోబర్ 6న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను ఎదుర్కొంటోంది. 9న శ్రీలంకతో, 16న ఆస్ట్రేలియాలతో భారత్ పోటీ పడుతుఓంది. ప్రతి గ్రూప్ నుంచి లీగ్ దశలో అగ్రస్థానంలో రెండు జట్లు సెమీస్‌కు చేరుతాయి. సెమీ ఫైనల్‌తో పాటు ఫైనల్‌కు రిజర్వ్‌డే ఉంటుంది. ఫైనల్ అక్టోబర్ 20న జరుగుతుంది. ఇక వరల్డ్‌కప్ కోసం ఎంపిక చేసిన టీమ్‌లో అనుభవజ్ఞులకే ప్రాధాన్యత ఇచ్చారు. ఊహించినట్టే కీలక ఆటగాళ్లందరూ జట్టులో చోటు సంపాదించారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్, మంధాన ఈసారి కూడా జట్టు బాధ్యతలను మోయనున్నారు. షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, పుజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్, యాస్తికా భాటియా, హేమలత తదితరులు వరల్డ్‌కప్ జట్టులో స్థానం సొంతం చేసుకున్నారు. శ్రేయంకా పాటిల్‌ను ఎంపిక చేసినా ఫిట్‌నెస్ సాధించకపోతే ఇతరులకు ఛాన్స్ ఇస్తారు. రాధా యాదవ్, సంజనా, ఆశా శోభనలు కూడా జట్టులో స్థానం దక్కించుకున్నారు.

### ఈసారైనా ట్రోఫీ దక్కేనా?

ప్రపంచకప్ వంటి మెగా టోర్నమెంట్‌లో టీమిండియా ప్రతిసారి ఫేవరెట్‌గా దిగడం అనవాయితీగా వస్తోంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమతూకంగా ఉన్న భారత జట్టు ఈసారి కూడా ఫేవరెట్‌గా కనిపిస్తోంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే క్రికెటర్లకు జట్టులో కొదవ లేదు. హర్మన్‌ప్రీత్, షఫాలీ, మంధాన, రోడ్రిగ్స్, పుజా వస్త్రాకర్, దీప్తి శర్మ, యాస్తికా భాటియా, రిచా వంటి మ్యాచ్ విన్నర్లు జట్టులో ఉన్నారు. ఎలాంటి పరిస్థితి ఎదురైనా తట్టుకుని ముందుకు సాగే సత్తా వీరి సొంతం. రాధా యాదవ్, రేణుకా సింగ్, దీప్తి, వస్త్రాకర్ తదితరులతో బౌలింగ్ చాలా బలంగా ఉంది. రెండు విభాగాల్లోనూ సమతూకంగా ఉన్న టీమిండియా ఈసారి ఎలాగైనా ట్రోఫీ సాధించాలనే పట్టుదలతో ఉంది. చాలా కాలంగా భారత జట్టు వరల్డ్‌కప్ ట్రోఫీ కోసం ఎదురు చూస్తోంది. ఈసారైనా టీమిండియా ప్రయత్నం ఫలిస్తుందా లేదా వేచిచూడాల్సిందే.

### జట్టు వివరాలు:

హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, శ్రేయంకా పాటిల్(ఫిట్‌నెస్ సాధిస్తే), యాస్తికా భాటియా, పుజా వస్త్రాకర్, రేణుకా సింగ్, సంజనా సంజీవన్, రాధా యాదవ్, ఆశా శోభన, హేమలత, అరుంధతి రెడ్డి.

## ఫోన్ మారిస్తే నేరం చేసినట్లా? : ఇడి, సిబిఐలపై సుప్రీం సీరియస్

(మొదటి పేజీ తరువాయి)..



చూపించారని గుర్తు చేశారు. 'కేజ్రీవాల్ సూత్రధారి, మనీశ్ సిసోదియా సూత్రధారి, ఇప్పుడు కవిత సూత్రధారి అని చెబుతున్నారు. అప్రూవర్లుగా మారిన వాళ్లు ఇచ్చిన స్టేట్‌మెంట్లు మినహా ఎటువంటి ఆధారాలు లేవు' అని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

### మెసేజ్‌లు డిలీట్ చేస్తే తప్పేంటి:

ఈ క్రమంలో జోక్యం చేసుకున్న సుప్రీం ధర్మాసనం అప్రూవర్ల వాంగ్మూలాలను వేరుగా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ నేరంలో కవిత పాత్ర ఉందని నిరూపించడానికి ఆధారాలు ఏవని ప్రశ్నించింది. అంతేకాకుండా మొబైల్ ఫోన్‌లను ఫార్మాట్ చేసి అందులోని మెసేజ్‌లను కవిత తొలగించారని పిటిషనర్ చేసిన వాదనను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఫోన్లు అనేవి వ్యక్తిగత అంశానికి సంబంధించినవని, ఫోన్లలో మెసేజ్‌లు అందరూ డిలీట్ చేస్తుంటారని పేర్కొంది. స్కూళ్లు, కాలేజీ గ్రూపుల్లో వచ్చే మెసేజ్‌లను తానూ డిలీట్ చేస్తుంటానని జస్టిస్ విశ్వనాథన్ వ్యాఖ్యానించారు. ఇది సాధారణంగా అందరూ చేసే ప్రక్రియే అని, ఇక్కడున్న వాళ్లంతా ఇదే చేస్తుంటారని తెలిపారు. కేవలం ఫోన్ ఫార్మాట్ చేసినంత మాత్రాన నేరం చేసినట్లు భావించకూడదని సూచించారు. నేర నిరూపణకు అదనపు సమాచారం ఉండాలని, లేదంటే కేవలం ఇది ఫోన్‌ను ఫార్మాట్ చేయడం కిందికే వస్తుందని స్పష్టం చేశారు.

## సెప్టెంబర్ మొదటి వారంలో డీఎస్సీ ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)..

విడుదలకు మార్గం సుగమం అవుతుంది. వచ్చేనెల మొదటి వారంలో డీఎస్సీ ఫలితాలను ప్రకటించే అవకాశమున్నది. తొలుత జనరల్ ర్యాంకింగ్ లిస్టు (జీఆర్ఎల్) ను ప్రకటిస్తారు. ఆ తర్వాత రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా జిల్లాల వారీగా 1:3 నిష్పత్తి చొప్పున మెరిట్ జాబితాను విద్యాశాఖ విడుదల చేస్తుంది. ధ్రువపత్రాల పరిశీలన ముగిసిన తర్వాత 1:1 నిష్పత్తిలో జిల్లాల వారీగా ఉపాధ్యాయ పోస్టులకు అభ్యర్థుల ఎంపిక జాబితాను ప్రకటిస్తారు. స్కూల్ అసిస్టెంట్, లాంగ్వేజ్ పండితులు, సెకండరీ గ్రేడ్ టీచర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులకు సంబంధించిన ప్రశ్నాపత్రాలకు మాధ్యమాల వారీగా వేర్వేరుగా ప్రాథమిక కీ, రెస్పాన్స్ షీట్లను ఈనెల 13న పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రాథమిక కీపై 28 వేల అభ్యంతరాలు వచ్చాయి. గతనెల 18 నుంచి ఈనెల ఐదో తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా కంప్యూటర్ ఆధారిత విధానం (సీబీఆర్టీ)లో డీఎస్సీ రాతపరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 2,79,957 మంది దరఖాస్తు చేయగా, 2,45,263 (87.61 శాతం) మంది అభ్యర్థులు రాతపరీక్షలకు హాజరయ్యారు. 34,694 (12.39 శాతం) మంది గైర్హాజరయ్యారు. రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 29న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.

### స్పోర్ట్స్ కోటాలో వంద ఉపాధ్యాయ పోస్టులు

డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో అన్ని జిల్లాల్లో వంద ఉపాధ్యాయ పోస్టులున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు సంబంధిత ధ్రువపత్రాలను బుధవారం నుంచి వచ్చేనెల రెండో తేదీ వరకు ఆన్‌లైన్ (%ఫ్త్రజూం:ౌ/స్త్రుంఎ.ఖజ్‌శీఅశ్రీఱఅవ.అత్‌/స్త్రుంఎ%) ద్వారా అప్‌లోడ్ చేయాలని కోరారు. స్కూల్ అసిస్టెంట్, తత్సమాన క్యాడర్ పోస్టులకు అంతర్జాతీయ, మల్టీ నేషనల్ పోటీల ధ్రువపత్రాలుంటే ఫార్మ్-1, సెకండరీ గ్రేడ్ టీచర్స్ పోస్టులకు జాతీయ పోటీల ధ్రువపత్రాలుంటే ఫార్మ్-2ను సమర్పించాలని సూచించారు. 2012, ఆగస్టు తొమ్మిదిన యువజన సర్వీసులు, పర్యాటకం, సాంస్కృతిక (స్పోర్ట్స్) జారీ చేసిన జీవోనెంబర్ 74 ప్రకారం అర్హతలుండాలనీ, వాటి ఆధారంగా స్పోర్ట్స్ కోటాలో ధ్రువపత్రాలను పరిశీలిస్తామని స్పష్టం చేశారు. డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్టులకు స్పోర్ట్స్ కోటాకు అర్హులైన అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలని కోరారు

## 17 నుంచి ప్రజా పాలన

(మొదటి పేజీ తరువాయి)..

ఆదేశించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు 22 జిల్లాల్లో కొత్త భవనాల నిర్మాణం చేపట్టాలన్నారు. హైదరాబాద్‌లోని శిల్పారామం పకనే మహిళా శక్తి సంఘాలకు కేటాయించిన మూడు ఎకరాల స్థలాన్ని వెంటనే ఆ విభాగానికి బదిలీ చేయాలన్నారు. సమీక్షలో సీఎస్ శాంతి కుమారి, వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తూ, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066